102204

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంపుటి 18 సంచిక 124 • హైదరాబాద్ 1965 మే 12 బుధవారం 6 పేజీలు 7 పైసలు స్థాపితం: 1926 రి. నెం H 92

ఏజంట్లు కావలెను

ఈ క్రింది స్థలాలలో గోలకొండ పత్రికను వారి స్వంత బాధ్యతలపై విక్రయించుటకు ఏజంట్లు కావలయును.

1. సుల్తానాబాద్ 3. బోథ్ 5. మంచిర్యాల
2. ఆదిలాబాద్ 4. ఇచ్చోడ 6. నర్సాపూర్

సర్క్యులేషన్ మేనేజరు

లోక సభ నిరవధికంగా వాయిదా

న్యూఢిల్లీ, మే 11

లోకసభ బడ్జెట్ సమావేశం నేటితో పూర్తయింది. ఈ ఏడాది ఇంతటి దీర్ఘమైన సమావేశం జరగలేదు. అనేక క్లిష్టాంశాలు ఎదురైన సమయములో యీ సమావేశం జరిగింది. ఇది చరిత్రాత్మకమైన సమావేశమని స్పీకర్ శ్రీ హుకుంసింగ్ అన్నారు. సభ్యులు అనేక సమస్యలను ఎదుర్కొవలసి వచ్చిందనీ, ఊపిరిసలపకుండా పని చేయవలసి వచ్చిందనీ, వీరికి విశ్రాంతి అవసరమనీ, కాని విశ్రాంతి ఇచ్చే పరిస్థితి దేశంలో లేదని అయన అన్నారు. తమ తమ నియోజకవర్గాలలో వీరు దేశాన్ని ఎదుర్కొన్న సమస్యలన్నిటి గురించి ప్రజలకు వివరించాలన్నారు.

గోదావరినదిపై రైలు-రోడ్డు వంతెన నిర్మాణానికి కేంద్రం సమ్మతి

పాక్‌తో ఏ చర్చలైనా జనవరి 1 కితం నాటి పరిస్థితి ఏర్పడితేనే

మన మౌలిక విధానంలో మార్పులేదని ప్రధాని శ్రీ శాస్త్రి ప్రకటన

ఏడు రోజుల పర్యటనపై నేడే మాస్కో ప్రయాణం

న్యూఢిల్లీ, మే 11

కచ్‌గురించి మన మూలసూత్రాలకు భిన్నంగా పాకిస్తాన్‌తో ఏ ఒడంబడిక జరగలేదని ప్రధానమంత్రి శ్రీ లాల్ బహద్దరుశాస్త్రి సుదీర్ఘ కరతాళధ్వనుల మధ్య తమ హామీని నేడు పునరుద్ఘాటించారు

రేపు రష్యా పర్యటనకు బయల్దేరనున్న సందర్భంలో, నేడు పార్లమెంటులో చేసిన ప్రకటనలో శ్రీ శాస్త్రి ఈ విషయం పేర్కొన్నారు.

"కచ్ జరగోట, బార్ బెట్, బిరర్ బెట్‌లు భారతదేశములో అంతర్భాగాలు, అవి తిరుగులేనివి. ఆ విషయములో మాతము మనము మనమూలసూత్రమును విస్మరించేదేమీ" అని శ్రీశాస్త్రి పేర్కొడినారు.

పార్లమెంటు ఉభయ సభలలో దాదాపు ఒకేరకమైన ప్రకటనచేస్తూ పాకిస్తాన్ సరిహద్దు విషయములో జనవరి 1 నాటి పరిస్థితి పునరుద్ధరించబడాలి అనే విషయానికి మనము అంతకంత ప్రాధాన్యత ఇస్తున్నామనీ ఎట్టి పరిస్థితులలోను దానిని మాత్రం విస్మరించేది లేదని ప్రధాని తెలియజేశారు.

యథాస్థితి నెలకొనిన మర్నాడు మంత్రుల స్థాయి చర్చలకు మేము సంసిద్ధమని భారతదేశము స్పష్టీకరించింది. అతరువాత అవసరమైతే ఈ విషయములో మునుపు కుదుర్చుకున్న ఒప్పందాల మేరకు నిష్పక్షపాత విచారణ సంఘమున (ట్రిబ్యునల్)కు వ్యవహారమంతా నివేదించను కూడవచ్చు, అని శ్రీ శాస్త్రి అన్నారు.

ఈ ప్రకటనను, ప్రధాని తన మంత్రివర్గ సీనియర్ సహచరులతో చర్చించిన అనంతరం చేశారు. అంతకుముందే బ్రిటన్ తాజా ప్రతిపాదనలను కూడా కేంద్ర మంత్రిమండలి పరిశీలనజరిపింది.

ఇరువర్గాలకు సంతృప్తికరమైన పరిష్కారాన్ని సాధించాలన్న దృష్టితో బ్రిటన్ కట్టుబాటుమైన ప్రతిపాదనలు చేసినదని ప్రధాని తెలిపారు

ఉభయ దేశాల ప్రభుత్వాలు ఈ ప్రతిపాదనలు పరిశీలిస్తూనే ఉన్నవి కాని ఇంతవరకు బహిరంగా ఒక నివేదిక తయారుచేయడం జరుగలేదు అని ఆయన తెలియజేశారు.

ప్రతిపాదనల వివరాలు తెలుసనప్పటికీ జనవరి ఒకటిని పూర్వం పరిస్థితిని తిరిగి నెలకొల్పితేనే మనంచర్చలకు సిద్ధముగా ఉన్నామని తెలియజేశామనీ, అతరువాత సరిహద్దుల గుర్తింపు జరుగగని ప్రదేశాలలో గుర్తింపు చేయుటకే దుకు రెండుపక్షాలవారు అంగీకరించాయని శ్రీ శాస్త్రి సభకు వివరించారు.

అంతర్జాతీయ పరిస్థితులలో, గడ్డు సమయాలలో మనకు అండదండగా నిలిచిన సోవియట్ ప్రజలకు మీ ప్రేమాభిమానాలు మోసుకొని వెళుతున్నానని నాకు తెలుసు అని హర్షధ్వానాల మధ్య ప్రధాని అన్నారు.

సోవియట్ రష్యాలో ప్రధాన మంత్రి 7 రోజులపాటు పర్యటించనున్నారు, ప్రధాన మంత్రి పర్యటన కాలములో కేంద్ర మంత్రి మండలిలో సీనియర్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రధాని విధులు నిర్వహిస్తూంటారు. మంత్రి మండలి సమావేశాలకు వారే అధ్యక్షత వహిస్తూంటారు.

ఉభయ సభలలోను వివిధ పక్షాల నాయకులు ప్రథమ పర్యాయము రష్యా పరంటన చేయనున్న ప్రధానికి అభినందించి సుభాకాంక్షలు తెలిపారు.

ఈ రెండు దేశాల మధ్య నానాటికీ పెరుగుతున్న సన్నిహిత సంబంధాలను ప్రస్తావించి అవి దినదిన ప్రవర్ధమానం కావాలని వారు అకాంక్షించారు.

కాల్పులు విరమణనుగురించి అనేకమంది సభ్యులు ప్రస్తావించారు.

.....

అబ్దుల్లాపై ఆంక్ష నీతిలేని చర్యట

కోరులో కొట్టివేయుంచుకోమని షేక్‌కు రాజాజీ సలహా

మద్రాసు, మే 11

షేక్ అబ్దుల్లాపై భారత ప్రభుత్వ చర్య "నీతి బాహ్యమైన" చర్యఅని, ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులలో "హుందాతనం లేని" చర్యఅనిస్వతంత్ర పార్టీ స్థాపకుడు సి. రాజగోపాలాచారి వ్యాఖ్యానించారు.

వచ్చేవారం "స్వరాజ్య" వారపత్రికలో ఈ సమస్యపై వ్యాఖ్యానిస్తూ "ఢిల్లీ రాగానే షేక్ అబ్దుల్లాను డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సుకింద అరెస్టుచేసి నీలగిరి కొండలకు తీసుకొని పోయారని ఇవుడే చదివాను. ఇది నీతితోకూడిన హుందాతనంలో కూడుకొన్న చర్య కానిది వెంటనేనిపి చిరి

"ఇంతకు అబ్దుల్లా గురించి చేసిన ప్రకటనలు వ్యాఖ్యలనాధారం చేసుకొని అంతకి జరగాలు చెప్పుకోవటానికి అవకాశం ఇవ్వకుండా అతని నిర్బంధ స్థలానికి వేయి మైళ్ళ దూరంలోవిచారణ చుటపనే ఈ శిక్ష నీతి బాహ్యము హుందాతనంలో లేనిదే" అని నా అభిప్రాయం.

"ఇప్పటికయినా అతనికి అవకాశం ఏర్పడి, తన పరిస్థితిని వివరించి,దురాభిప్రాయాలను తొలగించి అతనిపై విధించిన ఆజ్ఞను ప్రభుత్వమే ఉపసంహరించుకోనకపోతే, కోర్టుద్వారా నయినా రద్దు చేయించుకొనగలడని ఆశిస్తున్నా" అని వ్యాఖ్యానించారు.

మైత్రీబంధం దృఢం చేసేయత్నం



ప్రప్రథమ పర్యాయం సోవియట్ రష్యాలో ఏడురోజుల పర్యటనకు నేడే ఢిల్లీనుండి బయలు దేరుతున్న ప్రధాని శ్రీ శాస్త్రి

పోరాటం తప్పనిసరి ఐతే అందుకు సిద్ధమే

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, మే 11

పాకిస్తానుతో పెద్దయుద్ధానికి దిగవలసిన పరిస్థితి ఏర్పడితే, మన బాధ్యతను తప్పించుకోలేమని. అయితే గౌరవప్రదమయిన శాంతిని తోసివేయరాదనీ ప్రధాని శ్రీ శాస్త్రి నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశమేలో ఉద్ఘాటించారు.

లోక సభ బడ్జెట్ సమావేశము పూర్తయిన సందర్భములో ప్రధాని పార్లమెంటరీ పార్టీ సాధారణ సమావేశంలో సమాధానం చెప్పారు.

పాకిస్తానుతో పోరాటం వరిణామాలు చాలా తీవ్రమైనవిగా వుండగలవని ప్రధాని అన్నారు.

సమావేశానంతరం శ్రీ కె.సి. పంత్ విలేఖరులతో మాట్లాడుతూ, ప్రధాని పార్లమెంటులో చేసిన ప్రకటనను పూర్తుగా అంగీకరిస్తనీ, పోరాటానికి ముందున్న పరిస్థితి ఏర్పడితేనేకాని యుద్ధప్రకటన ప్రతిపాదనలను ఆమోదించలేమని అయన స్పష్టంచేశారని అన్నారు అప్పుడే మంత్రివర్గస్థాయిలో చర్చలకు అవకాశమున్నది. మంత్రివర్గస్థాయి చర్చలలో ఏ నిర్ణయం కుదరకపోతే 960 కి.మీ పాకిస్తాన్ ఒప్పందం ప్రకారం నిష్పాక్షిక మధ్యవర్తిత్వ పరిశీలనకు యీ వివాదాన్ని పంపాలని శ్రీ శాస్త్రి అన్నారు

కాశ్మీరు సమస్యపై పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ తో చర్చలు జరపడానికి ఆయన ఆహ్వానించిన పక్షంలో తాను మాస్కోకు బయలుదేరేలోగా యీ ప్రతిపాదన అందేదీ లేదనీ తనకు ఖచ్చితంగా తెలియదన్నారు.

పాకిస్తాను శాంతియుత పరిష్కారానికి సుముఖంగా లేకపోతే మరో మార్గం లేదనీ, మన బాధ్యతను నిర్వర్తించగలమని ఆయన స్పష్టం చేశారు.

.....

చెనా ఏమంటుంటుగా పాకిస్తాన్

న్యూఢిల్లీ, మే 11

చైనాకు ప్రచార సాధనాలు లేని దేశాల్లో పాకిస్తాన్ చైనా తరపున ప్రచారం చేయడానికి ఏజంటుగా వ్యవహరిస్తూ వుందని ఇక్కడికి చేరిన సమాచారం తెలుపుతూవుంది.

ఇస్లామాబాద్ సంధిదేశాల సమావేశ సందర్భంలో పాకిస్తాన్‌లో టర్కీ దేశ పత్రికావిలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి అబ్బుమాన్ పాకిస్తాన్ ప్రభుత్వం పాకిస్తాన్ పర్యటనకు పంపిన విదేశీయాంగ మంత్రి మార్షల్ చెన్ యీతో ఇంటర్వ్యూ ఏర్పాటు చేసింది. ఈఇంటర్వ్యూలో చైనా దేశం నా టో సంధి దేశాల సభ్యులలోనుటర్కీతో దౌత్య సంబంధాలు తెలకొల్పుతోవాలనే ఉద్దేశాన్ని తెలిపినట్లు స్పష్టమవుతున్నది.

వర్తమానం అందినట్టు ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్ మే 11

రాజమహేంద్రవరంవద్ద గోదావరినదిపై ప్రస్తుతము ప్రతిపాదనలో ఉన్నటువంటి రైలు వంతెనతోపాటు, రైలు - రోడ్డు వంతెనమరుకూడ నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వము సుముఖతను వ్యక్తపరిచింది.



శ్రీ బ్రహ్మానందరెడ్డి

ఈ వార్త ఢిల్లీనుండి తమకు టెలిఫోన్‌లో తెలియజేయబడినట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఈరాత్రి ఇక్కడ వెల్లడి చేశారు.

రాత్రి పొద్దుపోయిన తరువాత ఈ విషయం ముఖ్యమంత్రి నివాసమునుండి టెలిఫోన్‌లో తెలుపబడింది. శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి సాయంత్రమే ఉదకమండలంనుండి నగరానికి తిరిగి వచ్చారు.

రాష్ట్రంలో జరుగుతున్నఆందోళనల దృష్ట్యా గతవారం ఢిల్లీ వెళ్ళినప్పుడే శ్రీ బ్రహ్మానందరెడ్డి రైలు-రోడ్డు వంతెన నిర్మాణానికి కేంద్రాన్ని ఒప్పించగలరని విశ్వసించటం జరిగింది.

ఢిల్లీనుండి తిరిగి వచ్చిన తరువాత ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ ఈ విషయం తాము ప్రధాని, ఆర్థిక మంత్రితో చర్చించామని శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

రైలువంతెనకుబదులురైలు-రోడ్డు వంతెన నిర్మించినచో మూడు-నాల్గు కోట్ల రూపాయలు అదనముగా ఖర్చు కాగలదని ఆర్థిక మంత్రి అన్నారనీ. అయితే రాష్ట్రప్రభుత్వంతనవాటాగా కోటి రూపాయలు ఇవ్వజూపినప్పటికీ మిగతాధనం ఇవ్వడానికి కేంద్రానికి యిష్టంలేకుంటే అడబ్బు అప్పుగా తిరిగి చెల్లించేదుకు కూడ మేము సిద్ధముగా ఉన్నామని కేంద్రానికి తెలుపడం జరిగినదని ముఖ్యమంత్రి అన్నారు.

ఢిల్లీలోఉండగానే, వంతెన సాధించగలమనే విశ్వాసంతోనే ముఖ్యమంత్రి ప్రభుత్వ కార్యదర్శి ద్వారా రాష్ట్రప్రజలకు విజ్ఞాపన పంపుతూ ఆందోళన వలదనికూడా ఉద్బోధించి యుండిరి.

అతివాద కమ్యూనిస్టుల విధానాలకు ప్రజల విముఖత

లోకసభ ఉపఎన్నిక ఫలితంపై ముఖ్యమంత్రి హర్షం

హైదరాబాదు, మే 11

మహబూబాబాద్ నుంచి లోకసభకు జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయ వల్ల అతివాద కమ్యూనిస్టుల ధోరణికి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చినట్లుగా భావించాలని ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

మేలిన జరిగిన యీ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి 1,61,156 ఓట్లు రాగా, అతివాద కమ్యూనిస్టు అభ్యర్థికి 48,819 ఓట్లు వచ్చాయి.

ఈ నియోజక వర్గంలోని కొన్ని ప్రాంతాలు కమ్యూనిస్టుల కంచుకోటలనీ, అందువల్ల కాంగ్రెస్ పెద్దతేడాతో గెలుపొందడం గమనార్హమనీ అయన అన్నారు.

కాంగ్రెసుకు అఖండ విజయం చేకూర్చిన యీ నియోజకవర్గం ఓటర్లకు ముఖ్య మంత్రి కృతజ్ఞతలు తెలియచేశారు.

కచ్ రంగంలో యుద్ధవిరమణ

కరాచీ, మే 11

వివాదగ్రస్తమైన కచ్ ప్రాంతములో యుద్ధవిరమణకు ఇండియా పాకిస్తాన్‌లు అంగీకరించినట్లు ఇక్కడి అధికార వర్గాలలో అన్నారు. యుద్ధవిరమణ తాత్కాలిక సంధివలె పులు ప్రాంతంలోనని అంగీకరించినటు యీవర్గాలలో అన్నారు.

చిన్నకొండూరు ఉపఎన్నిక

హైదరాబాద్, మే 11

చిన్నకొండూరు నియోజకవర్గము నుంచి అసెంబ్లీకి జరిగే ఉపఎన్నిక వివరాలను ప్రభుత్వం ప్రకటించింది.

నామినేషన్‌లు దాఖలుచేయడానికి మే 17 ఆఖరుతేదీ మే 19 న స్క్రూటినీ, మే 22 ఉపసంహరణలకు ఆఖరి రోజు అవసరమైతే జూన్ 18 న ఎన్నిక జరుగుతుంది. జూన్ 18 లో గా ఎన్నిక పూర్తవుతుంది. శ్రీ కొండవీటి గురునాథరెడ్డి ఎన్నిక చెల్లనేరదని ప్రతిజ్ఞానాలే తీర్పునిచ్చినందున ఈ ఉపఎన్నిక జరుగుతున్నది.

.....

నీళ్ళ రిజర్వాయర్ కూలి నలుగురి మరణం

న్యూఢిల్లీ, మే 11

హైదరాబాదు సమీపంలో రామచంద్రపురంలో భారీ విద్యుత్పరికరాల తయారీ కర్మాగారం ఆవరణలో కార్మికుల వసతి వాడలో 1 65 ఏప్రిల్ 17వ తేదీన నిర్మించిన నీళ్ళ రిజర్వాయరు కూలిపోయిందనీ, ఈప్రమాదం మూలముగా ఒక స్త్రీ, ముగ్గురు పిల్లలు మరణించారనీ, మరో నలుగురు పిల్లలకు గాయాలు తగిలాయని లోకసభలో ఉపముఖ్యమంత్రి శ్రీ బిబుధేంద్ర మిశ్రా తెలియజేశారు.

పాక్‌కు జవాబిచ్చేందుకు మనం సిద్ధంగానే ఉన్నాం

లోకసభలో రక్షణమంత్రి శ్రీ చవాన్ హామీ

న్యూఢిల్లీ, మే 11

అవసరం ఏర్పడి నప్పుడు తగు బలముతో పాకిస్తానుకు జవాబు ఇచ్చేందుకు భారత సైన్యం సిద్ధముగా ఉన్నదని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నేడు లోకసభలో హామీ యిచ్చారు.

సరిహద్దులపై వివిధ ప్రదేశాలలో పాకిస్తాను సైనికులు కాల్పులు జరుపుతున్న సంఘటనలపై సభ్యులు ఆందోళన వ్యక్తపరిచగా శ్రీ చ్యవన్ ఈ హామీ ఇచ్చారు.

అస్సాం, త్రిపుర పాకిస్తాను సరిహద్దులో వున్న లాంగిల్లా దుమాబారి ప్రాంతంలో తూర్పు పాకిస్తాను రయిఫిల్ దళ వారు సాగించిన కాల్పులకు భారత సరిహద్దు రక్షణ దళాలు సమర్థవంతంగా ఎదురు జవాబు చెప్పాయని శ్రీ చ్యవన్ చెప్పడంతారు.

నాలుగు పాకిస్తాను బంకర్లను పనికి రాకుండా పాడుచేసి 15 మంది పాకిస్తాను సైనికులకు నష్టం కలుగచేశారని శ్రీ చ్యవను అన్నారు.

గత కొన్ని నెలలుగా సరిహద్దు పొడవునా తరచుగా కాల్పులకు తలపడుతూ వచ్చిందని అందులో ఈ లాంగిల్లా-దుమాబారి ప్రాంతం ఒకటని చెప్పారు.

ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఈ ప్రాంతంలో కాల్పులు జరిగి, మార్చి 29 వ తేదీన కాల్పుల విరమణ జరిగిందనీ. కాని ఒకనెల తర్వాత ఏప్రిల్ 29 వ తేదీన తూర్పు పాకిస్తాను రైఫిల్సు మళ్ళీ కాల్పులకు పాల్పడినట్టు తెలిసినదనీ అయితే, విద్రోహులు ఏ ప్రాంతంపైన అధిపత్యం వహించలేదనీ, కొందరు ప్రజలు వారి ఆజమాయిషీలో వున్నారనీ. వారే ఒకకేంద్ర సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్నారనీ శ్రీ చవాన్ మరికొన్ని ప్రశ్నలకు సమాధాన మిచ్చారు.

అయుధాలు సంపాదించడానికి శిక్షణ పొందడానికి పాకిస్తాను తూర్పు పాకిస్తానుకు అనే సార్లువెళ్ళినట్టు యీ తెలిసినదనీ అయితే, విద్రోహులు ఏ ప్రాంతంపైన అధిపత్యం వహించలేదనీ, కొందరు ప్రజలు వారి ఆజమాయిషీలో వున్నారనీ. వారే ఒకకేంద్ర సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్నారనీ శ్రీ చవాన్ మరికొన్ని ప్రశ్నలకు సమాధాన మిచ్చారు.

అయుధాలు సంపాదించడానికి శిక్షణ పొందడానికి పాకిస్తాను తూర్పు పాకిస్తానుకు అనే సార్లువెళ్ళినట్టు యీ తెలిసినదనీ అయితే, విద్రోహులు ఏ ప్రాంతంపైన అధిపత్యం వహించలేదనీ, కొందరు ప్రజలు వారి ఆజమాయిషీలో వున్నారనీ. వారే ఒకకేంద్ర సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్నారనీ శ్రీ చవాన్ మరికొన్ని ప్రశ్నలకు సమాధాన మిచ్చారు.

గత కొన్ని నెలలుగా సరిహద్దు పొడవునా తరచుగా కాల్పులకు తలపడుతూ వచ్చిందని అందులో ఈ లాంగిల్లా-దుమాబారి ప్రాంతం ఒకటని చెప్పారు.

ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఈ ప్రాంతంలో కాల్పులు జరిగి, మార్చి 29 వ తేదీన కాల్పుల విరమణ జరిగిందనీ. కాని ఒకనెల తర్వాత ఏప్రిల్ 29 వ తేదీన తూర్పు పాకిస్తాను రైఫిల్సు మళ్ళీ కాల్పులకు పాల్పడినట్టు తెలిసినదనీ అయితే, అప్పటి నుంచి ఒక్క రెండు రోజులు తప్ప ప్రతిరోజు కాల్పులు పాకిస్తాను మే 4వ తేదీ నుంచి కాల్పులు ఉధృతం చేసిందని చెప్పారు.

మన సరిహద్దు రక్షణదళాలు బాగా సమర్థవంతంగా జవాబు చెపుతున్నాయని వివరించారు.

ప్రపంచ ముస్లిం సభలో పాక్‌తో అబ్దుల్లా బాలూచీ

కాశ్మీర్‌పై తన తీర్మానం నెగ్గించుకునేందుకు కపటనాటకం: శ్రీ యూసస్ సలీం వెల్లడి

హైదరాబాద్, మే 11

పాకిస్తాన్, షేక్ అబ్దుల్లా మరికొన్ని దేశాలు కుమ్మక్కయి ప్రపంచ ముస్లింసభను భారతదేశానికి వ్యతిరేక వేదికగా తయారుచేయటానికి ఒకకుట్ట పన్నుటం, దానిని భారత ప్రతినిధివర్గం తిప్పికొట్టగా వ్యవహరించటం, భారత ముస్లిం అల్పసంఖ్యాక వర్గాల సమస్యపై భారత ప్రభుత్వానికి అనుకూలముగా ఉన్నట్లు నటిస్తూనే షేక్ అబ్దుల్లా కాశ్మీర్ సమస్యపై తన అభిప్రాయాన్ని ఆమోదించవలసిందిగా భారత ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయటానికి ఎలా ప్రయత్నించాడో ఆ సభకు వెళ్ళిన భారత ప్రతినిధివర్గ సభ్యుడు హైదరాబాద్ అడ్వొకేటు యూసస్ సలీం ఇక్కడ వెల్లడించారు.

"ఒక్క కాశ్మీర్ సమస్యపై తప్ప మిగతా అన్నివిషయాలలోను ప్రపంచ ముస్లింసభలో షేక్ అబ్దుల్లా భారత ప్రతినిధి వర్గముతో సహకరించాడని అతని ప్రవర్తన ఏవిధంగానూ అభ్యంతర కరంగా లేదని" యూసస్ సలీం ఇక్కడ అన్నారు.

సభ్యులుగా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ షేక్ అబ్దుల్లావల్లనే భారతదేశంలో ముస్లిం అల్పసంఖ్యాకులకు గురించి తీర్మానం లో భారత దేశాన్ని విమర్శించే విధంగా ఉండగా దానిని వ్యతిరేకించి, ఉపసంహరించేటట్లు భారత ప్రభుత్వం అభ్యర్థన మేరకు అభివృద్ధి కోరం ఎలా కృషి చేస్తుందో వివరించి తీర్మానాన్ని ఆమోదించవలసి వచ్చిందని అయన అన్నారు.

కొన్నిసంవత్సరాల్లో వచ్చినట్లు కాశ్మీర్ సమస్య మీదగాని, భారతదేశంలో అల్ప

(చివరి పేజీ చూడండి)

నాగవిద్రోహులంచే పాకిస్తాన్ నుండి బయలుదేరి అయుధాల చేరవేత: శ్రీ చవాన్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 11

వందమంది నాగవిద్రోహులు పాకిస్తాన్‌లోకి చేర్చి తరువాత జానే లెఫ్టినెంట్ జనరల్ అని పిలుచుకొంటున్న ఖాటో నెవో 1965 ఏప్రిల్ మొదటివారంలో నాగాలాండ్‌లోకి రహస్యంగా ప్రవేశించడాన్ని ధృవపడని వార్తలున్నట్లు తెలుస్తున్నదని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు శ్రీ జమేమెహతా ప్రశ్నకు రాజ్యసభలో సమాధానమిచ్చారు

మిగిలిన నాగవిద్రోహులు బర్మాలోని పోమా ప్రాంతానికి అయుధాలను నుండి గుండు సామగ్రిని చేరవేయడానికి ప్రయత్నిస్తున్నట్లు శ్రీ చవాన్ అన్నారు చిన్నచిన్న జట్లుగా స్థానిక ప్రజల వేషంలో వీరు నాగాలాండు మణిపూరు రాష్ట్రాలలోకి చొరబడటానికి ప్రయత్నిస్తున్నారు. మన రక్షణ దళాలు వారు నాగాలాండులోకి ప్రవేశించకుండా తరుచర్యలు తీసికొంటున్నవని శ్రీ చవాన్ అన్నారు.

రక్షణ దళాలు తీసికొన్న చర్యల ఫలితంగా విద్రోహులు నాగాలాండ్‌లోకి బర్మాలోకి అయుధాలుచేరావేయాలని పథకం వేస్తున్నట్లు శ్రీ చవాన్ తెలిపారు.

విద్రోహులు దొంగదాటుగా నాగాలాండ్‌కి ప్రవేశించకుండాఅరికట్టడంలో శాంతి సంఘం కృషి చిక్కులు తెచ్చిపెట్టిందా అని శ్రీ కె. కె. షా ప్రశ్నించారు. విద్రోహులు మరికొన్ని అయుధాల సంపాదించడానికి వీలుగా వ్యవధి యిచ్చే దుకే సంప్రదింపులు జరుపుతున్నారా అని అయన అడిగారు.

శాంతిసంఘం వారికి దురుద్దేశాలు ఆపాదించలేనని శ్రీ చవాన్ అన్నారు.

రహస్యంగా నాగాలు ప్రవేశించకుండా సరిహద్దులను మూసివేయడం అసాధ్యమనీ అనారి చాలా చిక్కులతో కూడివున్నదని శ్రీ శ్రీరామరెడ్డి ప్రశ్నకు చవాన్ సమాధానమిచ్చారు.

అయుధాలు సంపాదించడానికి శిక్షణ పొందడానికి నాగాలు తూర్పు పాకిస్తానుకు అనే సార్లువెళ్ళినట్టు యీ తెలిసినదనీ అయితే, విద్రోహులు ఏ ప్రాంతంపైన అధిపత్యం వహించలేనని, కొందరు ప్రజలు వారి ఆజమాయిషీలో వున్నారనీ. వారే ఒకకేంద్ర సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్నారనీ శ్రీ చవాన్ మరికొన్ని ప్రశ్నలకు సమాధాన మిచ్చారు.

రేడియో ఇంజనీరింగ్
వేనవి తరగతులు
4 మాసముల కోర్సు
వెంటనే చేరండి.
పోరస్ రేడియో అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్
న్యూస్ బజార్ పోలీసు స్టేషన్ ఎదుట
హైదరాబాద్
ఫోన్: 45068

100% వాటర్ ప్రూఫ్
టార్పాలిన్స్ & కేన్వాస్
గంగజి దామ్‌జి & కంపెనీ
తల్ పత్రివాల
84/86, వీర్ విఠల్ చందన్ వీధి
మజిద్ బందర్ రోడ్, బొంబాయి-3.
ఫోన్: 326952 గ్రామ్స్: పోలిన్
కవర్ ఉత్తర ప్రత్యుత్తరములు
ఇంగ్లీషులో.

వేమూరులో ఓటమి కారణాలు: కమ్యూనిస్టు పార్టీ పరిశీలన

పార్టీలో ప్రత్యర్థివర్గం సహాయం చేయలేదట

హైదరాబాద్, మే 11

వేమూరు నియోజకవర్గంనుండి పోటీచేసిన కమ్యూనిస్టు అభ్యర్థి వోటమికి కారణం పెకింగ్ అనుకూల వర్గమని చెప్పలేడే అతివాదులని వారి ప్రత్యర్థులు మితవాదవర్గంవారు భావిస్తున్నారు.

ఎన్నికలముందు ఈరెండు వర్గాలు పొత్తు కుదుర్చుకొని రెండు నియోజకవర్గాలను మహబూబాబాదుపార్లమెంట్ నియోజకవర్గాన్నీ, వేమూరు అసెంబ్లీ నియోజకవర్గాన్ని చెరోకటి తీసుకున్నారు.

వేమూరునుండి మితవాద వర్గానికి చెందిన అభ్యర్థి, మహబూబాబాదు నుండి అతివాద వర్గానికి చెందిన అభ్యర్థి పోటీ చేశారు. వీరిద్దరూ ఓడిపోయారు.

అయితే, మొన్న తెనాలితాలూకా కమ్యూనిస్టుపార్టీసమావేశమైనప్పుడు ఎన్నిక పరిస్థితిపై పరిశీలన జరిగింది.

ఈ పరిశీలనలో, కమ్యూనిస్టుఅభ్యర్థి ఓటమికి అతివాదులు మద్దతుచేయకపోవడమేకారణమనీ, వారు కేవలం ఒక ప్రకటనమాత్రం చేసి చేతులు ముడుచుకొనికూర్చొన్నారనీ, కొందరు స్వతంత్ర పార్టీ అభ్యర్థికి కూడా మద్దతు ఇచ్చారనీ భావించడం జరిగింది.

ఐక్య రాజ్యసమితిలో పాక్ అరణ్యరోదన

సరిహద్దులలో భారతదేశమే సైన్యాన్ని సమీకరించినట్లు ఘోష

కరాచీ, మే 11

భారతదేశం తూర్పు దక్షిణ పాకిస్తాన్ సరిహద్దులలో కాశ్మీర్ యుద్ధ విరమణ రేఖవద్ద సైనికులను కేంద్రీకరిస్తున్నదని పాకిస్తాన్ ఐక్యరాజ్య సమితికి ఫిర్యాదుచేస్తూ ఒక లేఖ పంపింది.

తూర్పు పంజాబ్‌లో పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దులు 150 గజాల సమీపములో పెద్ద ఎత్తున సైనిక సమీకరణ చేసి, వాటి కేంద్ర కార్యాలయాలు కూడా అక్కడే ఏర్పాటు చేసిందని అన్నారు.

నేరాలు విచారణలో వుండగా ఖాదీకమిషన్ ఉద్యోగికి ప్రమోషన్?

న్యూఢిల్లీ, మే 11

ఖాదీ గ్రామోద్యోగ్ భవన్ మానేజరుపై కొన్ని అరోపణలువచ్చి, వాటిని ప్రభుత్వం విచారిస్తుండగా, ఆమానేజరును వైఉద్యోగానికి ప్రమోటుచేసినందుకు నిన్న రాజ్యసభలో సభ్యులు తీవ్రకోపాన్ని వ్యక్తం చేశారు.

న్యాయశాఖ, సామాజిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ సేన్ జవాబిస్తూ ఆ మానేజరును విచారణ జరుగుతుండగా అవిధంగా ప్రమోటుచేయకుండావుంటే బావుండేదని, అవిషయాన్ని ఖాదీ గ్రామోద్యోగ్ కమిషన్‌కు కూడా తెలియచేశామని, అయినా కమిషన్ తమ అభిప్రాయాన్ని మన్నించలేదని తెలియచేశారు.

ఈ కమిషన్ స్వయంగా విచారణ జరిపించి ఆ [illegible] పొరపాటులేదని అభిప్రాయపడినదనీ, అందువల్ల తీవ్రతరమైన ఆ విషయాన్ని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ కమిషన్‌కు పంపటము జరిగిందని తెప్పారు.

చాంద్ర విశ్వావసు సం॥
వైశాఖ శుద్ధ ద్వాదశి సా 5-19
హస్త రా 7-26
రా వ 3-31 మొ; 5.8 వరకు
[శాలివాహనశకము 22-2-1887]
బుధ వారము
12-5-1965

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
12-5-1965
బుధ వారము

స్వర్గీయ జయసూర్య స్మారక కళాశాల

—•—

స్వర్గీయ డాక్టర్ జయసూర్య స్మారకార్థము ఒక హోమియో కళాశాలను హైదరాబాదు నగరములో స్థాపించడానికి నిర్ణయించడము చాల సంతోషకరమైన సంగతి. హైదరాబాదు-సికింద్రాబాదు జంట నగరాలలో డాక్టరు జయసూర్య పేరు తెలియనివారు లేరన్నచో అతిశయోక్తి కాదు. డాక్టరు జయసూర్య జన్మించిన కుటుంబము హైదరాబాదు నగరములోనేగాక అఖిల భారతమందు ప్రఖ్యాతి గాంచినది; అంతర్జాతీయ స్థాయిలో యశస్సును సంపాదించిన శ్రీమతి సరోజినీ నాయుడు డాక్టరు జయసూర్యకు మాతృమూర్తి; స్వర్గీయ జయసూర్య తండ్రి డాక్టరు యం. జి. నాయుడు గారు గూడ అఖిల భారత ప్రసిద్ధిని పొందిన వారే. మన స్వాతంత్ర్య సమరములో ప్రథమ శ్రేణి నాయకుల ప్రక్కన విశిష్టమైన స్థానమును అలంకరించిన స్వర్గీయ సరోజినీదేవి తండ్రి అఘోరనాథ చటోపాధ్యాయ కాలమునుండి శ్రీ జయసూర్య కుటుంబము హైదరాబాదు నగర వాసుల హృదయాలలో నివాసము కల్పించుకొన్నది. శ్రీమతి సరోజినీదేవి కుటుంబమువలన హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాల గౌరవ ప్రతిష్ఠలు యెన్నో రెట్లు యెక్కువయినవని చెప్పవలెను.

విదేశాలయందు ఉన్నత విద్యాభ్యాసముచేసిన డాక్టరు జయసూర్య వైద్యశాస్త్రములో అఖండుడుగా, మేటిగా పేరు పొందినాడు; ఆయనచేసెడి రోగ నిదానము ప్రశ్నించడానికి వీలు లేనిదని, సాటిలేనిదని ప్రతీతి. హోమియో వైద్య విధానమును ప్రచలితము గావించుటకు డాక్టర్ జయసూర్య కావించిన కృషి అత్యంత ప్రశంసనీయమైనది. డాక్టరు జయసూర్యను గూర్చి మాట్లాడినపుడుగాని, ప్రవాసినపుడుగాని ఆయనలో మూర్తీభవించి ఉండిన మానవత, కారుణ్యము, సేవాసక్తి, అభ్యుదయ దృక్పథము మన దృష్టికి రాకమానవు. నిజానికి డబ్బు సంపాదనమీద ఆసక్తి ఉన్న ప్రథమశ్రేణి వైద్యులకు యితర రంగాలయందు పనిచేయడానికి సమయము లభించదు. కాని డాక్టర్ జయసూర్య మాత్రము హైదరాబాదులో తలయెత్తిన అన్ని ఉద్యమాలకు అండగా నిలచినారు; రాజకీయాలు, సాంఘిక ఉద్యమాలు, విద్యా వైజ్ఞానిక విషయాలు, సాహిత్య సాంస్కృతిక సమస్యలు అన్నిటిలోను డాక్టర్ జయసూర్య అంతులేని ఆసక్తిని చూపినారు. డాక్టరు జయసూర్య జన్మస్థలము హైదరాబాదులో ఆయనపేరిట మొట్టమొదటి హోమియో కళాశాల స్థాపితము కావడము యెంతో ముదావహము; ప్రజలు, ప్రభుత్వము డాక్టరు జయసూర్య స్మారక సంఘము జరపుచున్న యీ అభినందనీయమైన కృషికి ఉదారముగా తోడ్పడగలరని ఆశించుచున్నాము.

……

మహబూబాబాద్‌లో ఘనవిజయం

మహబూబాబాదు పార్లమెంటు నియోజకవర్గపు ఉపయెన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సురేందర్ రెడ్డి అత్యధికమైన సంఖ్యా బలముతో గెలుపొందినారు; పెకింగ్ భక్తగణానికి చెందిన కమ్యూనిస్టు అభ్యర్థి, మరిద్దరు స్వతంత్ర అభ్యర్థులు చిత్తుగా ఓడిపోయినారు. మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నిక ఫలితం దేశంలోని ప్రజాస్వామిక వాదులకు, దేశభక్తులకు సంతోషాన్ని కలిగించగలదు. ఒకవైపున కేరళలో, కలకత్తాలో, అహమ్మదాబాదులో అవాంఛనీయమైన జాతీయ వ్యతిరేక శక్తులు విజృంభించుచున్న సమయములో మహబూబాబాదు ప్రజలు కాంగ్రెస్ సంస్థమీద అపారమైన ఆదరాభిమానాలను ప్రకటించి దేశద్రోహులకు చెంప పెట్టుపెట్టడము గమనీయమైనవిషయము. మహబూబాబాదు పార్లమెంటు నియోజకవర్గములోని కొన్ని ప్రాంతాలు మొన్న మొన్నటివరకు కామరేడులకు కంచుకోటలని పేరుపొందినవి; యీ కంచుకోటలను పగుల గొట్టి కాంగ్రెసు జండాను జేగీయమానంగా యెగురవేసిన స్థానిక కాంగ్రెసు నాయకులను, కార్యకర్తలను, ప్రత్యేకించి యువకుడైన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సురేందర్ రెడ్డిని మేము హృదయపూర్వకముగా అభినందించుచున్నాము మహానాయకుడు జవహర్‌లాల్ విభానాలమీద అపరిమితమైన విశ్వాసాన్ని మరొకమారు ప్రకటించిన మహబూబాబాద్ ప్రజలను మనసారా అభినందించుచున్నాము.

స్థలపురాణాల ప్రచురణ సన్నాహాలు

ఐదుగురు సభ్యులతో కమిటీ నియామకం

హైదరాబాద్, మే 11

రాష్ట్రంలోని దేవాలయాలకు సంబంధించిన స్థలపురాణాలను ప్రచురించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు దేవాదాయ ధర్మాదాయ మంత్రి శ్రీ అలపాటి వెంకటామయ్య నిలేఖరులతో నిన్న అన్నారు.

స్థలపురాణాలప్రచురణలో సహాయపడేందుకు ఐదుగురు సభ్యులుగల ఒక సంఘాన్ని నియమించినట్లు ఆయన తెలియచేశారు. ఈసంఘంలో శ్రీయుతులు ఎన్. రామేశం, పైడాలక్ష్మయ్య, ఎన్. వెంకటేశయ్య, జి. మల్లయ్య, డాక్టర్ కృష్ణారెడ్డి సభ్యులు.

పురాణాలను, ఇతిహాసాలను ప్రజలు వాడే భాషలో ప్రచురించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదని ఆయన తెలిపారు.

మొదటగా భగవద్గీతను ప్రచురిస్తామని ఆయన అన్నారు. పదేండ్లకాలములో మొత్తం పనిని పూర్తిచేస్తారట.

జీర్ణదేవాలయాల పునరుద్ధరణకు ప్రభుత్వం 10 లక్షలు కేటాయించిందన్నారు.

పునరుద్ధరించబడిన భద్రాచలము దేవాలయ గర్భగుడిని ముక్కోటి నాడు యాత్రికులకు దర్శనంకోసము తెరవగలమని ఆయన తెలిపారు.

చైనా-పాకిస్తాన్ల మధ్య మరో కొత్త ఒప్పందం

న్యూఢిల్లీ, మే 11

పాకిస్తాన్-చైనా పౌరులకు విసాలు ఫ్రీగా ఇవ్వటానికి పాకిస్తాన్-చైనా దేశాలు ఒక ఒప్పందం చేసుకొన్నాయి. ఈ ఒప్పందం ఈనెలమొదటి తేదీ నుంచి అమలులోకివస్తుందని పాకిస్తాన్ రేడియో వార్త.

'సిరిపురంలో కొందరికి వోట్లు ఇచ్చినందుకు ఉద్యోగాలు ఇప్పించారు'

ఫిరంగిపురం నియోజకవర్గం ఎన్నికలకేసులో ఫిర్యాదితరపు వకీలు శ్రీ చౌదరి వాదన

హైదరాబాదు, మే 11

నిన్న మధ్యాహ్నం విరామకాలము అనంతరం ఫిర్యాదితరపు వకీలు శ్రీ లింగయ్యచౌదరి తనవాదనను కొనసాగిస్తూ కొంతమందికి ఉద్యోగాలిచ్చి సిరిపురంగ్రామంలో బ్రహ్మానందరెడ్డి వోట్లు వేయించుకొన్నాడని వాదించారు.

ఫిరంగిపురం నియోజకవర్గములో పెద్దగ్రామాల్లో ఒకటైన సిరిపురంలో స్వతంత్రపార్టీకి అత్యధికబలంవుందని వున్న 3000 ఓట్లలో 85 మందిమాత్రమే రెడ్డి వోట్లని మిగతా వాటిలో హెచ్చుభాగం "కమ్మిన" వోట్లకుచెవుతూ గ్రామంలోని వెంకటేశ్వర్లు, వెంకట్రావు గ్రూపులు రెండూ సహకరించుకొంటున్నాయని, 1959, 1964 పంచాయతీ ఎన్నికల్లో వెంకటేశ్వర్ల సహాయంతో వెంకట్రావు పంచాయతీ అధ్యక్షుడుగా ఎన్నుకోబడుతూవచ్చాడని అన్నారు. ఈ గ్రామంలో స్వతంత్ర పార్టీబలం ఎంతగావుందంటే ఎన్నికల ప్రచారానికి శ్రీ వెంకటరెడ్డి ఈ గ్రామానికివచ్చి ఒక బహిరంగసభ కూడా పెట్టలేదని చెప్పారు.

గ్రామంలోని రెండుగ్రూపులు, వారివెనుకవున్న హరిజనులు గుంటూరు జిల్లా కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ సి. కృష్ణబ్రహ్మం, అంతా శ్రీ చంద్రమౌళిని బలపరచటానికి నిశ్చయించుకొన్నారని చెప్పారు. శ్రీ సి. సూర్యనారాయణ, వి. వెంకయ్య, అల్లూరి వెంకటామయ్య అనేవారలు కూడా చంద్రమౌళిని బలపరుస్తున్నట్లు చెప్పారు. ఈ ముగ్గురకు పట్టభద్రులైన కొడుకులున్నారని, వారిలో ఒకరు గణాంకశాఖలో పనిచేస్తుండగా ఇతని ఉద్యోగంఖాయంచేస్తానని శ్రీబ్రహ్మానందరెడ్డి హామీఇచ్చాడనీ, తర్వాత అవిధంగా పర్మనెంటు చేయబడ్డాడని మిగతా ఇద్దరికీ నారెండ్ల పంచాయతిసమితిలో అమ్మకం మన్నుశాఖలో ఉద్యోగాలివ్వబడ్డాయని న్యాయవాది అన్నారు. ఈ ఉద్యోగాలిచ్చినందుకుగాను వారు శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఎన్నికల్లో సహాయపడుతామని వాగ్దానంచేసినట్లు చెప్పారు.

వారు వోటుకు 15 రూపాయల చొప్పున 400 వోట్లు కొన్నట్లు, జి. శేషగిరిరావు అనే కూలీమేస్త్రి 16 వోట్లకు కావల్సినడబ్బు తనకు ఇచ్చారని సాక్ష్యంకూడా ఇచ్చారని, పై ముగ్గురిలో ఒకరి తాలూకు బంధువు తనవోటు మొదట చంద్రమౌళికిఇద్దామని అనుకున్నా పై ఉద్యోగాలిచ్చినందువల్ల బ్రహ్మానందరెడ్డినే బలపరిచినట్లు, మరో పదవోట్లు 15 రూపాయలు చొప్పున కొనటం జరిగిందనిసాక్ష్యం ఇచ్చిన విషయంకూడా తనవాదనలో తెచ్చారు.

గ్రామంలోఉన్న రెండు గ్రూపుల వారుకూడా శ్రీ చంద్రమౌళిని బలపరిచినపుడు, బ్రహ్మానందరెడ్డికి వ్యవసాయ కూలీలవోట్లు, లంచంఇస్తేతప్ప వచ్చేఅవకాశమేమీ లేదనిఅన్నారు.

……

నిజామాబాద్ జిల్లాలో రోడ్లపనులు

తెలంగాణా నిధులనుంచి దాదాపు లక్షల ఖర్చు

నిజామాబాదు, మే 10

నిజామాబాద్ జిల్లాలో రోడ్లనిర్మాణాల కింద తెలంగాణా ప్రాంతీయ నిధులలోని 12,25,000 రూపాయల నుంచి 5,75,000 రూపాయలు ఖర్చు చేశారు. ఈ నెల 7 న తేదీన జరిగిన జిల్లా పరిషత్తు సమావేశంలో యీవిషయాన్ని వెల్లడించారు.

తెలంగాణా ప్రాంతీయనిధులనుంచి 1,22,000 రూపాయల పాఠశాల భవనాల నిర్మాణ కోసం ఖర్చుచేశారు.

——

ఆయుధ ఫ్యాక్టరీలో ప్రేలుడు సంఘటన

విధ్వంసకచర్యకాదని మంత్రి థామస్ వివరణ

న్యూఢిల్లీ, మే 11

ఖడ్గమూరియాలోని ఆయుధఫ్యాక్టరీలో ఏప్రిల్ 29 న జరిగిన ప్రేలుడు సంఘటనలో ఒకరుమరణించారనీ, ఐదుగురికి గాయాలైనవనీ నేడు లోకసభలో రక్షణ ఉత్పత్తిశాఖమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ ప్రశ్నోత్తరాల సమయములో అన్నారు.

ఈ సంఘటన విధ్వంసకచర్యకాదని దర్యాప్తులో తేలిందన్నారు. ఈ ప్రేలుడుకు కారణాలను గురించి దర్యాప్తు చేసేందుకు విచారణసంఘాన్ని నియమించామని ఆయన అన్నారు.

బాపూజీ శతతమ వార్షిక జయంతి ఉత్సవ నిర్వహణకు కమిటీ

—శ్రీ చాగ్లా ప్రకటన

న్యూఢిల్లీ, మే 11

గాంధీజీ శత వార్షిక జయంతిని 1969 లో దేశం మొత్తానా జరపడానికి అన్ని రాజకీయ పార్టీలతో కూడుకున్న ఒక జాతీయ కమిటీని ప్రభుత్వం నియమిస్తుందని నిన్న లోకసభలో కేంద్ర విద్యా మంత్రి శ్రీ యం. సి. చాగ్లా ప్రకటించారు.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ అధ్యక్షతనవుండే ఈ కమిటీలో దేశములో ప్రముఖ వ్యక్తుల సంబంధము వుండే విధంగా ప్రభుత్వం ప్రయత్నిస్తూవుంది అని మంత్రి అన్నారు.

దేశంలోనిఅన్నివర్గాల ప్రాతినిధ్యం వహించే ఈ కమిటీ గాంధీజీ శత వార్షిక జయంతిని జాతీయ అంతర్జాతీయ స్థాయిన ఉచిత రీతిగా జరుపుతుందనే నమ్మకం వుందని శ్రీ చాగ్లా విశ్వాసం ప్రకటించారు.

……

సన్యాల్ కేసు కోర్టు విచారిస్తుండగా విచిత్ర సంఘటన

న్యూఢిల్లీ, మే 11

జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ పి.పి.ఆర్. సాహానే నిన్న సన్యాల్ హత్యకేసు విచారణ పారంభించిన కొంతసేపటికి విచిత్రంగా న్యాయమూర్తి ముందు హాజరైన ఒక మధ్య వయస్సు వ్యక్తి నిందితులని పేర్కొనబడిన వారి తరపున వాదించడానికి తమకు అనుమతి ఇవ్వాలని కోరాడు.

కాని జుమ్మాకు స్నేహితుడిననీ, అతనితోపాటు కానూ జామా మసీదు ప్రాంతంలోనే నివసిస్తూఉంటున్నాననీ ఈ వ్యక్తి పేర్కొనడంతో తన వకాలత వాదించేందుకు అతనిని అనుమతించాలని జుమ్మా కూడా జడ్జికి విజ్ఞప్తి చేశారు.

అయితే న్యాయమూర్తి అతడు కోర్టు ప్రొసీడింగ్స్ వినేందుకు మాత్రం అనుమతి ఇస్తూ అతను మధ్యవర్తిత్వం కలుగజేసుకొనరానని ఆదేశించారు. నిందితులని పేర్కొనబడేవారి న్యాయవాదులకు అభ్యంతరం లేకుంటే వారికి సహాయము చేయవచ్చునని కూడా న్యాయమూర్తి సూచించారు. ఆగంతుకుడు సావధానముగా వాదప్రతివాదనలన్నీ తిలకించాడు.

……

మొజాంబిక్‌లోని భారతీయుల ఆస్తిపాస్తుల పరిస్థితి

లోకసభలో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, మే 11

మొజాంబిక్‌లోని భారతీయుల ఆస్తిపాస్తులను పోర్చుగీసు ప్రభుత్వం స్వాధీనం చేసికొన్న విషయమై మెక్సికో ప్రభుత్వం దర్యాప్తు చేయాలని ఇండియా ప్రభుత్వంకోరినట్లు విదేశాంగ శాఖ ఉపమంత్రి దినేశ్ సింగ్ లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు.

మొజాంబిక్ నుంచి వెళ్లగొట్టబడిన భారతీయ సంఘం వారు తమ ఆస్తిపాస్తులను గురించిచేసిన ఫిర్యాదులపై భారత ప్రభుత్వంయీఅభ్యర్థనచేసింది.

లిస్బన్‌లోని మెక్సికన్ మంత్రి కోరిల్లా యిప్పటికప్పుడే యీ సందర్భంలో మొజాంబిక్‌కు వెళ్ళారనీ, ఆయన నివేదికకోసం నిరీక్షిస్తున్నామనీ దినేశ్ సింగ్ అన్నారు. మొత్తము 5.8 కోట్ల రూపాయల విలువగల ఆస్తిని పోర్చుగల్ స్వాధీనము చేసికొన్నట్లు వెడలగొట్ట బడినవారు ఫిర్యాదు చేశారు.

……

పాంపెన్‌లోని వీధికి స్వర్గీయ నెహ్రూ పేరు

పాంపెన్, మే 11

పాంపెన్‌లోని ఒకవీధికి పండిత జవహర్‌లాల్ నెహ్రూ వీధి అని మార్చుచేసేందుకు నేడు జరిగిన ఉత్సవ కార్యక్రమానికి కాంబోడియా అధినేత ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ అధ్యక్షత వహించారు.

పాంపెన్‌లోని భారత రాయబారి, కాంబోడియా ప్రభుత్వ సభ్యులు కూడా యీ కార్యక్రమానికి హాజరయినారు. రెండువేల సంవత్సరాల నుంచి ఇండియా-కాంబోడియాలమధ్య సంబంధాలున్నాయని వాటిని పటిష్ఠంచేయాలని సిహనౌక్ అన్నారు.



వియత్‌కాంగ్ మెరుపు దాడిలో 300 ప్రభుత్వ సైనికుల నష్టం

సైగాన్, మే 11

ఇటీవలి వారాలలో ఎన్నడూ లేనంతటి పెద్ద ఎత్తున వియత్‌కాంగు మొన్న దాడిచేసి ప్రభుత్వ సైన్యాలను పెద్ద ఎత్తున నష్టపరచిందని వియత్నాం సైనిక వర్గాలు తెలియచేశాయి.

మొదట అందిన రిపోర్టుల ప్రకారం మొత్తం 3 వందల మంది చనిపోవటంగాని, దొరక్కపోవటంగాని, దెబ్బలు తినటంగాని జరిగింది. 55 మంది చనిపోయినవారిని, మరో 100 మంది గాయపడినవారిని సైగాన్ కుతీసుకొని వచ్చారు. మిగతావారి పత్తాలేదు.

ఇది వియత్‌కాంగ్ తన దాడులను ఉధృతం చేయటానికి సూచనగా భావిస్తున్నారు.

దక్షిణ వియత్నాంలోని ఒకరాష్ట్ర రాజధాని అయిన పాంగ్‌బీపై ఈదాడి 8 గంటలసేపు జరిగింది.

గెరిల్లాల నష్టం ఎంతో తెలియరాలేదు.

……

వచ్చే 5 సంవత్సరాల్లో 10 వేల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

శ్రీ చెన్నారెడ్డి వెల్లడి

హైదరాబాదు, మే 11

వచ్చే అయిదు సంవత్సరాలలో 10 వేల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయటానికి సంకల్పించాము కాబట్టి ఇప్పటి వరకూ విద్యుచ్ఛక్తిరాని గ్రామాలు నిరాశ చెందనక్కర్లేదని ఆర్థిక మంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి నిన్న నుంగాపురం గ్రామంలో అన్నారు.

తాండూరు పంచాయతీ సమితి ప్రాంతంలో ఉన్న ఈ గ్రామములో విద్యుచ్ఛక్తి సరఫరాకు పారంభోత్సవముచేస్తూ తాండూరు బ్లాకులోని 134 గ్రామాలలో 24 గ్రామాలకు అపుడే విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తున్నామని చెప్పారు.

జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ ఎస్. చెన్నారెడ్డి ప్రసంగిస్తూ ప్రధానముగా విద్యుచ్ఛక్తి వ్యవసాయం కోసమే సరఫరా చేయబడుతూందని చెప్పినారు.

శాసనసభ్యులు శ్రీ మానిక్ రావు స్వాగత పత్రం చదివారు. నుంగాపురం గ్రామ సర్పంచు హనుమంతు వందన సమర్పణ చేశారు.

——

అగ్నిప్రమాదంలో రు. 2.55 లక్షల ఖరీదు దూదినష్టం

హైదరాబాద్, మే 11

కర్నూలుజిల్లాలోని ఆదోనిలో మే 7న అగ్నిప్రమాదం సంభవించి 2.55 లక్షల రూపాయల విలువగల దూది కాలి బూడిదై పోయిందని వార్తలు తెలుపుతున్నాయి. ఫ్యాక్టరీ ఆవరణలో దూదిబేళ్ళు నిల్వవుంచగా ప్రమాదవశాత్తు నిప్పుటుకొని అగ్నాధ్వంసమైపోయిందని యెవరికి ప్రాణాపాయం కలుగలేదని తెలుస్తున్నది.

శ్రీరామ సహాయం సురేందర్ రెడ్డి

మహబూబాబాదు మే 11

వరంగల్లు జిల్లా మహబూబాబాదు నియోజకవర్గాన్నంచి లోకసభకు అత్యధిక మెజారిటీతో యెన్నికయిన రామసహాయం సురేంద్రరెడ్డి 34 సంవత్సరాల వయస్సుగల నవయువకుడు గౌరవనీయమైన ఉన్నత కుటుంబము నుంచి వచ్చి, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పట్టభద్రులయ్యారు. నిన్న వయస్సులో నే కాంగ్రెసులో చేరి గత 12 సంవత్సరాలుగా కాంగ్రెసులో కియాశీలసభ్యునిగా పనిచేస్తూ వచ్చారు. యువకుల రాకపోకల కార్యక్రమం క్రింద అనేక విదేశాలు పర్యటించారు.

అధోగతిలో వున్న, వెనుకబడినతరగతుల ప్రజలకు ఎనలేని సేవ చేశారు. ఆరు సంవత్సరాల పాటు మరిపెడ సమితి అధ్యక్షులుగా పనిచేసి ఆప్రాంత ప్రజల ప్రేమాభిమానాలను చూరగొన్న ప్రజా సేవకుడు. ఇంత పెద్ద మెజారిటీతో లోకసభకు జరిగిన ఎన్నికలో గెలవటమే ఆ ప్రాంతములో వీరియెడల ప్రజలకున్న అభిమానానికి ఎనలేని నిదర్శనం.

……

"ముందు ఆక్రమిత ప్రాంతం నుంచి ఖాళీ చేయాలి"

మధ్యవర్తిత్వ సూచనపై ఉపాధ్యాయ ప్రకటన

రాజకోట, మే 11

ఇండియా భూభాగంలో ఒక అంగుళము మేర పాకిస్తాన్ ఆక్రమణలో వున్నా, సింధు-చర్ సరిహద్దు వివాదాన్ని మధ్యవర్తి తీర్పునకు పంపించడమనేది ఇండియా సార్వభౌమాధికారానికే అవమానమని జనసంఘం కార్యదర్శి శ్రీ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ నిన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

కచ్ ప్రాంతం ఇండియాకు చెందినదేనని, దానిలో వాదోపవాదాలకు వకాశమేలేదని ఆయన అన్నారు.

అబ్దుల్లాపై ఆరోపణలు ప్రసారించి, ఆయనను ఎప్పుడో అరెస్టుచేసి వుండవలసిందని ఉపాధ్యాయి అన్నారు.

——

సీతాఫలమండిలో హనుమజ్జయంతి రజతోత్సవములు

సికింద్రాబాదు మే 11

శ్రీ సువర్చలా సమేత పంచముఖ వీరాంజనేయ స్వామి వారి పంచవింశతి వార్షిక జయంతి కళ్యాణ రజతోత్సవములు ఈనెల 25 మొదలు 28 వరకు సీతాఫల్‌మండి రైల్వే స్టేషన్ సమీపమున శ్రీ హనుమదాధ్యాత్మిక శక్తిభృందము వారిచే జరుపబడును. శ్రీ గాయత్రీ పీఠాధిపతులు శ్రీ విద్యాశంకర భారతి స్వామివారి పరంపేషణలో శ్రీ కళాయోగి వీరాంజనేయేశ్వరాది లింగదాంకితులగు శ్రీ లంకా వేంకటేశ్వర శాస్త్రి (హనుడాసు- గుంటూరు)చే ఆరుప బడును.

ఢిల్లీ టెలివిజన్ సర్వీసుకు పశ్చిమ జర్మనీ సహాయం

శ్రీ సి. ఆర్. పట్టాభి రామన్ వివరణ

న్యూఢిల్లీ, మే 11

ఢిల్లీ టెలివిజన్ సిరీసు విస్తరణకు పశ్చిమ జర్మనీ ప్రభుత్వమన్న టెలివిజన్ సామగ్రిని అంగీకరించే అవకాశమున్నదని సమాచార శాఖ ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభి రామన్ నేడు రాజ్యసభలో శ్రీ ఎ. డి. మణి ప్రశ్నకు సమాధానమిచ్చారు.

టెలివిజన్ సిరీసును రోజువారీగా అమలుచేస్తే 20 వేల టెలివిజన్ సెట్లు అవసరం కాగలవని ఆయన అన్నారు. వెంటనే 10 వేల సెట్లు కావలసి వుంటుందన్నారు. సైలకేడియో సంస్థ నుంచి మొదటిసెట్లు విదేశీమారకద్రవ్యం అవసరం లేకుండా లభించగలవనీ, మరో 2 వేల సెట్లు హంగరీ నుంచి, 6వేల సెట్లు రష్యానుంచీ కానీ లేక హంగరీనుంచీ కానీ బల్గేరియా నుంచీ కానీ లభించగలవని శ్రీ పట్టాభి రామన్ అన్నారు. ఏది చవకగా వుంటే దానిని తీసికొంటామన్నారు.

……

డొమినికన్ రిపబ్లిక్ ఓ. ఎ. యస్‌తో సంబంధాల గురించి లేఖ

వాషింగ్టన్, మే 11

"చట్టబద్ధ మయిన" డొమినికన్ ప్రభుత్వం అమెరికా రాష్ట్రాల సంస్థకు ఒకలేఖ వ్రాస్తూ ఆ సంస్థ యొక్క పదవ మంత్రివర్గస్థాయి సమావేశంలో వాషింగ్టన్‌లో వున్న తమ ప్రతినిధిని రానిచ్చినంతకూ ఆ సంస్థతో తాము ఎటువంటి సంబంధంపెట్టుకోబోమని స్పష్టం చేశారు.

……

సరిహద్దు పోలీసు దళానికి పంజాబీలు

ఎక్కువ మందిని ఇవ్వగలమని పంజాబు ముఖ్యమంత్రి

చండీఘర్, మే 11

సరిహద్దు పోలీసు దళంలోకి ఒకలక్ష మందిని పంపించటానికి పంజాబ్ ప్రభుత్వము సిద్ధంగా వుందని తెలియచేసింది.

మొన్నటిరోజున పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రాంకిషన్ ఢిల్లీలో ప్రధాన మంత్రితో, నందమ కలుసుకొన్నపుడు ఈ విషయాన్ని తెలియచేశారు.

——

బడ్జెట్ ప్రతిపాదనలకు పార్లమెంటు ఆమోదం

న్యూఢిల్లీ, మే 11

ఆర్థికమంత్రి ప్రతిపాదించిన 1965-66 బడ్జెట్ ప్రతిపాదనలను రాజ్యసభకూడా ఆమోదించడముతో పార్లమెంటు వాటికి ఆమోదించినట్లయింది.

నాల్గవ పద్దాలకు సంబంధించి సభ్యులు వ్రాసి చెప్పిన దేశపురోగమనానికి యిది సహాయపడగలదని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నారు.

రైళ్లవేగం హెచ్చింపునకు డిజెల్ ఇంజన్లు ప్రవేశపెట్టే యోచన

యస్. కె. పాటిల్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 11

కొన్ని సెక్షన్‌లలో రైళ్ళవేగాన్ని హెచ్చించి, ప్రయాణీకులకు వాటిలో అధిక స్థలము లభింపచేసేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని నిన్న రైల్వే మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ అన్నారు.

జాతీయ రైల్వే వాడకందార్లసలహా సంఘం సమావేశంలో శ్రీ పాటిల్ ప్రసంగిస్తూ రైళ్ళవేగంలో హెచ్చింపు ప్రయాణీకులకు అధిక సౌకర్యాలు కలగాలంటే విద్యుచ్ఛక్తితో నడిచే రైళ్ళు-డిజిల్ ఇంజన్‌లు విరివిగా ప్రవేశపెట్టబడాలని ఆయన అన్నారు.

వచ్చే సంవత్సరం ప్రారంభములో ఇ.టి.ఎక్స్‌ప్రెస్‌కు, మద్రాసు-ఢిల్లీ మధ్యనడిచే సదరన్ ఎక్స్‌ప్రెస్‌కు డిజిల్ ఇంజన్‌లు అమర్చబడతాయని, అప్పుడు వేగం తప్పక హెచ్చింపబడుతుందని ఆయన అన్నారు.

ఈసంవత్సరంఅక్టోబర్‌లోగా హౌరా-ఖాద్రిక్ మధ్యనున్న డిజిల్ రైలు మార్గాన్ని పంజాబ్‌వరకు పెంచి హౌరా-మద్రాసు మేల్ వేగాన్ని హెచ్చిస్తామని శ్రీ పాటిల్ చెప్పారు.

కలెక్టర్‌కు టోపీవేసి అబ్దుల్లాను కలిసిన బ్రిటిష్ వ్యక్తికి జైలు

కోయంబత్తూరు మే 11

ఒక బ్రిటిష్ "ఎత్తికా విలేఖరి"ఉదకమండలంలోవున్న షేక్ అబ్దుల్లాను కలుసుకొని ఒకఇంటర్వ్యూ చేసినందుకు అతని కేంద్ర పరిశోధకశాఖవారు క్రిమినల్ చట్టక్రింద అరెస్టుచేశారు.

ఫస్టుక్లాస్ మాజిస్ట్రేటు అతన్ని 14 దినాలవాటు రిమాండు చేశారు.

కోయంబత్తూరులోని సెంట్రల్ జైలులో ఈజర్నలిస్టును ఉంచారు.

జిల్లా కలెక్టరు అనుమతి లేదే షేకబ్దుల్లా ఇతరులతో మాట్లాడకి వీలులేకదా మరి ఇదెలా సాధ్యపడిందని కలెక్టరును అడుగగా షేక్ అబ్దుల్లా తన కిటుబ స్నేహితుడని బాలకాలం నుంచి అతనితో పరిచయం వుందని చెప్పినట్లు చెప్పారు.

ఆ జర్నలిస్టువద్ద నుంచి తీసుకొన్న ఫాన్‌పోస్టులో అతను ఒక వ్యాపారి, లండన్ ప్రచురణసంస్థ సభ్యుడు అని వుంది.

ఈ బ్రిటిష్ పౌరుడున్న హోటలు గదినిపరిశోధకశాఖవారు ఇంటర్వ్యూ చేస్తున్నారు.

రెండువర్గాలమధ్య కొట్లాటలలో ఇద్దరి మృతి

హైదరాబాద్, మే 11

అనంతపూర్ జిల్లాలోని కలూరు గ్రామంలో ఇటీవల ఇరువర్గాలమధ్య జరిగిన దొమ్మి ఘర్షణగా ఇద్దరు చనిపోయారని, 8 మందికి గాయాలు తగిలాయని తెలుస్తున్నది.

విప్లవ ప్రభుత్వం నుండి జనరల్ వెప్సిన్ రాజీనామా

సాంటో డొమింగో, మే 11

డొమినికన్ రిపబ్లిక్‌లో తిరుగుబాటు దారులమధ్య చీలికలు రావడంవల్ల జుంటా ప్రభుత్వంలో తనపై నిరాధికార పదవికి బ్రిగేడియర్ జనరల్ వెప్సిన్ రాజీనామా ఇచ్చాడని అమెరికాదౌత్య కార్యాలయము నిన్నరాత్రి ప్రకటించింది.

రకరకాల పేర్లతో అనేకులను మోసం చేసిన వ్యక్తి అరెస్టు

సయాం. బర్మా, మలయాలలో కూడా నాటకం ఆడినట్లు పోలీసుల ఆరోపణ

హైదరాబాద్, మే 11

గుంటూరు జిల్లాకు చెందిన కొత్తా వరప్రసాద్ చౌదరిఅను వ్యక్తిని నేడు ప్రత్యేక పోలీసు దళంవారు అరెస్టు చేశారు. ఇతను అనేక పేర్లు పెట్టుకొని మోసాలు చేసినట్లు ఆరోపించారు.

కేంద్ర దర్యాప్తు సంస్థ స్పెషల్ డ్యూటీ పోలీసు సూపరింటెండెంటని చెప్పుకొని స్టైయిన్‌లెస్ స్టీల్ వర్తకుడు జె. వి. సురేష్ కార్యాలయానికి వెళ్ళి కొన్ని దిగుమతి లైసెన్సులను, రికార్డులనుస్వాధీనంచేసికొన్నాడు.

వరప్రసాద్ చౌదరిని నేడు సిటి మెజిస్ట్రేటు ఎదుట హాజరు పరచగా ఆయనను జుడిషల్ కస్టడీకి అప్పగించారు.

పోలీసుల కథనంఇది: కె. వి. నరసింహ అనేపేరుతో ఇతను తన భార్య, ముగ్గురు పిల్లలతోకలిసి నగరములోని ఒక హోటలులో బసచేశాడు. నాల్గు నెలలక్రితం అతనిక్కడికిచేరాడు. పరిశ్రమలశాఖ డైరెక్టరేట్ కార్యాలయమునుంచి దిగుమతి లైసెన్సులు పొందినవారిపేర్లు సంపాదించాడు. అక్కడినుంచి కేంద్ర గూఢచారిసంస్థ అధికారినని చెప్పుకొంటూ పని ప్రారంభించాడు.

శ్రీ సురేష్‌నుంచి సమాచారము అందగానే ప్రత్యేక పోలీసుశాఖవారు దర్యాప్తు ప్రారంభించారు. ఇతను దిగిన హోటలు గదిని సోదా చేయగా కేంద్ర గూఢచారి సంస్థ జారీ చేసిన గుర్తి పుకార్డులు, హోంశాఖ లెటర్ హెడ్స్, అర్థికమంత్రిత్వశాఖ డిప్యూటీ కార్యదర్శి చౌదరిసకలికోరవలసిందిగా కోరుతూ వ్రాసినట్లు సృష్టించినలేఖ, సర్వీసు పోస్టేజి ఖాళీ వాంటర్లు, దేశంలో అనేక బ్యాంకులకు చెందిన చెక్ బుక్కులు, రిస్టువాచీలు, బంగారు నగలు మొదలయినవి అనేకం పట్టుబడ్డాయి.

ఇంతేకాక యీ చౌదరి డా॥ రామచంద్రరావు, అను మారుపేరుతో జహీరాబాద్‌లో డా॥ వృత్తి కూడా చేస్తున్నట్లు బయటపడింది. ఒళ్ళోచదివే రోజుల్లో కూడా ఇతను నేరాలుచేయనారంభించినట్లు పోలీసు దర్యాప్తులో తేలింది. మద్రాసు చీఫ్ సౌండ్ ఇన్‌స్పెక్టర్‌నని, సి ఐ. డి. ఇన్‌స్పెక్టరునని పిలుచుకొంటూకొన్నినేరాలు చేశాడు. యస్. యస్. యల్. సి వరకు ఇతను చదివాడు. ఇంగ్లీషు కూడా అందువల్ల మాట్లాడగలడు. తెలుగు మాతృభాష, అరబ్బీ, హిందీ మొదలయిన భాషాలు కూడా మాట్లాడగలడు.

డాక్టరుగా, మేజిస్ట్రేటుగా, మిలిటరీ ఆఫీసరుగా, శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ కొడుకుగా - రకరకాల హోదాలతో మోసం చేశాడు.

1949లో ఇతను మేజర్ కె. ప్రసాద్ అనే పేరుతో ఒకనాటి మధ్య పరగణాల మాజీ ముఖ్యమంత్రి రవిశంకర్ శుక్లా లేఖతో రంగూన్ వెళ్ళాడు. మహాత్మాగాంధి శాంతి సంఘం పంపగా విరాళాలు వసూలు చేసేందుకు తాను వచ్చినట్లు చెప్పుకొన్నాడు. మలయాకు కూడా వెళ్ళి విరాళాలు వసూలు చేశాడు.

నెల్లూరులో డా॥ సుశెట్టో అనే పేరుతో పిహెచ్. డి, యం. డి. డిగ్రీలు తగిలించుకొని నాటకం ఆడాడు.

నేటిఆరోగ్యమంత్రి తిరువల్లపల్లి రాజును మోసగించడానికి ఒకసారి విఫలయత్నం చేశాడు

ఇండియాలోనేకాక, సయాం, బర్మా, మలయాలలో కూడా చౌదరి మోసాలు చేసినట్లు పోలీసులు అన్నారు.

ప్రత్యేక పోలీసు సంస్థ సూపరింటెండెంట్ శ్రీ వై. సత్యనారాయణ చౌదరి. ఇన్‌స్పెక్టరు శ్రీ ఐ. వి. రత్నారావు, పి. కోటేశ్వరరావుల సహాయంతో చౌదరిని అరెస్టు చేశారు, దర్యాప్తు సాగుతోంది.

నెహ్రూ స్మారక జంతు ప్రదర్శనశాల

పడవ ప్రయాణ సౌకర్యం

హైదరాబాద్, మే 11

నెహ్రూ జంతు ప్రదర్శనశాలలోని సుందర సరోవరాల్లో ఎర్రమిది అడుగుల చిన్నచిన్న పడవలను ప్రవేశపెట్టడములో ప్రజలకు స్వంతంగా పడవ నడిపే అవకాశం ఏర్పడినట్లయ్యింది. ఇదిపడవ నడిపేవారికేకాదు అవిహారాలను గట్లమీదనుండిచూసేవారికి కూడ ఆనందంగానే వుంటుంది. తమంత తాముగా తెడ్డువేసి పడవను నడిపే అనుభవము అత్యద్భుతమైంది. ఆ అవకాశము జంటనగరాలలో మరొచోట లేదు. ఈ సరస్సులు మరీలోతైనవేమీ కావు అందువల్ల ప్రమాదమేమీలేదు. ఒకవేళ ఏమయినా జరుగుతుందనుకుంటే తొడుక్కున్నబట్టలుతడుస్తాయే తప్ప అంతకన్న ప్రమాదమేమీ జరగదు.

ప్రతినెలా యీ జంతు ప్రదర్శనశాలను 8,000 మందికిపైగా ప్రజలు సందర్శిస్తున్నారు. దీనిబట్టే ఈ ప్రదర్శనశాల ప్రాముఖ్యమును అర్థంచేసుకోవచ్చు. ఈ నౌకా విహారయాత్రకు ఛార్జీలు అందరికీ అందుబాటులోనే వున్నాయి. పిల్లలకు ప్రత్యేకపర్యాట్లు చేయబడ్డాయి.

కరాచిలోని భారత హైకమిషనర్ కార్యాలయానికి పోలీస్ కాపలా

కరాచి, మే 11

షేకబ్దుల్లా అరెస్టుపై ఇక్కడి భారత హైకమిషనర్ కార్యాలయం ముందు ప్రదర్శనలు జరుపడానికి కొందరు సంకల్పిస్తున్నందున ఈకార్యాలయ భవనానికి పోలీస్ కాపాలా పెట్టబడినది.

కేరళలో అధ్యక్షుని పరిపాలనా బిల్లు

లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, మే 11

కేరళరాష్ట్రంలో శాసనసభ హక్కులను అధ్యక్షునికి ఇచ్చే బిల్లును లోకసభ నిన్న ఆమోదించింది. 98 ఓట్లు అనుకూలముగానూ, 26 ఓట్లు ప్రతికూలముగానూ వచ్చాయి.

దేశీయాంగ శాఖలో మంత్రి శ్రీ హధీ మాట్లాడుతూ ఈ బిల్లు ప్రకారం ఏర్పాటు చేసే సలహా సంఘాలు ప్రజలు సంఘాన్ని వీలైనంతవరకూసంప్రదించటం జరుగుతుందని, అలా సంప్రదించకపోవటం చాలా అరుదుగానే వుంటుందని హామీ ఇచ్చారు.

అధ్యక్ష పరిపాలన ఫలితంగా కేరళ ప్రజలకు వీలైనంత లాభం చేకూర్చుటానికే ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

శ్రీ హెచ్. వి. కామత్ (పి ఎస్. పి.) రెండు సవరణలు ప్రతిపాదిస్తూ అధ్యక్షుడు ఈ సంఘాన్ని విధిగా పిలిచి సంప్రదించాలని, సంఘాన్ని పిలవనపుడు దానికి కారణాలులిఖితపూర్వకంగా తెలియజేయాలని అన్నారు ఈ సవరణలను పి. కె వాసుదేవన్ నాయర్ (కమ్యూ), శ్రీ కంఠన్ నాయర్ (ఆర్. ఎస్. పి.) ఎస్. ఎం. బెర్జీ (ఇం) బలపర్చారు. రెండు సవరణలూ వీగిపోయాయి.

బయట వున్న పార్టీల బలాని కనుగుణ్యమైనప్రాతినిధ్యాన్నిఈసంఘంలో కల్పించాలని, కాంగ్రెసుపార్టీకి యెట్టి పరిస్థితిలోనూ మెజారిటీ వుండగూడదని ప్రతిపక్ష సభ్యులన్నారు. యిది వరకూ ఇలాంటి సంఘాలు సరిగ్గా పని చేయలేకని ఒకరన్నారు.

శాసనసభ నమూనాఒకటి సృష్టించటం ప్రభుత్వం ఉద్దేశమైనట్లయితే, శాసన సభను రద్దుచేయకుండానేవుండే దని కాంగ్రెసు సభ్యుడు గోవిందమీనన్ అన్నారు.

తదితరులు కూడా చర్చలో పాల్గొన్నారు.

శ్రీలాల్ బహద్దుర్‌తో బర్మా ప్రధాని భేటీ

న్యూఢిల్లీ, మే 11

ఆనధికార పర్యటనపై ఇక్కడకు వచ్చిన సింగపూర్ ప్రధానిలీకాన్ మెన్ నిన్న శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రిని కలుసుకున్నారు. విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ కూడా ఈ సమావేశములో పాల్గొన్నారు.

శ్రీ లీకాన్ మెన్ నేడిక్కడి నుండి కలకత్తా బయలుదేరారు. అక్కడి నుండి వారు రంగూన్ పోతారు.

ఖమ్మం పట్టణ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

ఖమ్మం, మే 11

పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలసమావేశం ఈనెల 8వ తేదీన జిల్లాకాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ హీరాలాల్ మోరియా అధ్యక్షతన డి. సి. సి. కార్యాలయంలో జరిగింది.

దేశం సక్లిష్ట పరిస్థితులను యెదుర్కొంటున్న ఈతరుణములోకాంగ్రెస్ కార్యకర్తలు క్రమశిక్షణతో మెలిగి దేశ సమైక్యతను కాపాడేందుకు కృషి చేయవలసిన అవసరం ఎంతో ఉన్నదని ఈ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ మోర్యా ఉద్బోధించారు.

జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ అనంతరెడ్డి, కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు శ్రీ మల్లంపల్లి రామచంద్రయ్య కూడ యీ సభలో ప్రసంగించారు.

సరిహద్దువివాదముపై సర్వ సేవాసంఘము ఆందోళన

వార్ధాగంజ్, మే 11

ఇండియా-పాకిస్తాన్ మధ్య కశ్మీరు సరిహద్దు సమస్యపై ప్రారంభమైన పోరాటంపట్ల సర్వసేవాసంఘం వారు ఆందోళన వెలిబుచ్చారు మూడు రోజులపాటు జరిగిన ఈసభ నిన్నటితో ముగిసింది.

శాంతికాముకులంతా తమ నైతిక బలాన్ని ఉపయోగించి యీ సమస్య శాంతియుతంగాపరిష్కారమయేందుకు కృషి చేయాలని వీరు విజ్ఞప్తి చేశారు.

ఇండియా-పాకిస్తాన్ ప్రజలు ఐకమత్యంగాను, సౌహార్దంగాను వ్యవహరించి ఉభయ దేశాలలోని శాంతిప్రదతలకు భంగం వాటిల్లకుండేనిర్వరాదనికూడా వీరు విజ్ఞప్తి చేశారు.

భారత ప్రధాని సూచించినట్లు సరిహద్దు వివాదాలను శాంతియుతముగా పరిష్కరించుకోడానికి వీలుగా నిరుద్ధ్య ప్రకటన ప్రతిపాదికపై ఇండియా-పాకిస్తాన్‌లు ఒక సంఘాన్ని నియమించాలని వీరు సూచించారు.

సరిహద్దు వివాదాలు కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాల మధ్య తప్పనిసరి అవుతున్నాయనీ, వీటిని శాంతియుతంగా పరిష్కరించేందుకు ఐక్యరాజ్యసమితి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని వీరుసూచించారు.

వియత్నాం సమస్యా పరిష్కారానికి ఇండియా కృషి కొనసాగుతుంది

శ్రీ దినేశ్ సింగు ప్రకటన

న్యూఢిల్లీ, మే 11

వియత్నాం సమస్యా పరిష్కారానికి ఇండియా చేసిన సూచనలను చైనా తిరస్కరించినా, ఇండియా తనప్రయత్నాన్ని కొనసాగించగలదని విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్ సింగ్ లోకసభలో అన్నారు.

వియత్నాం సమస్య శాంతియుతముగా పరిష్కారం కావాలని చైనా వాంఛించడము లేదన్న విషయం ఇండియాకు తెలుసునని శ్రీ హెచ్. సి. మాథూర్ ప్రశ్నకు శ్రీ దినేశ్ సింగ్ సమాధానమిచ్చారు.

ఉత్తర దక్షిణ వియత్నాంల మధ్య సరిహద్దుల కావలా కాయడానికి అంతర్జాతీయ పోలీసుదళాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్రపతి రాధాకృష్ణన్ చేసిన సూచనను గురించి ఆయా ప్రభుత్వాలతో చర్చిస్తున్నామని శ్రీ దినేశ్ సింగ్ మరికొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ అన్నారు.

దక్షిణ వియత్నాం ఉప ప్రధాని ఇటీవల ఢిల్లీ వచ్చినప్పుడు ప్రత్యేక సహాయాన్ని కోరలేదని ఆయన తెలిపారు.

వియత్నాం సమస్యపై ఇండియా అభిప్రాయాలను తెలియ చేయవలసిందని కోరుతూ బ్రిటన్ ఒక లేఖ వ్రాసినట్లు అంతకు పూర్వం శ్రీ వి. వెంకటసుబ్బయ్య ప్రశ్నకు శ్రీ దినేశ్ సింగ్ సమాధాన మిచ్చారు.

పాటిల్ గార్డన్ వాకర్ ఇటీవల ఇండియాకు వచ్చినప్పుడు ఆయనతో కూడా యీ విషయం చర్చించామని ఆయన అన్నారు.

జాతీయ రక్షణ నిధికి విరాళం

హైదరాబాద్, మే 11

విజయనగరంలోని తటిపూడి రిజర్వాయరు డివిజన్ సిబ్బంది జాతీయ రక్షణనిధికి ఏప్రిల్ నెలలో పది రూపాయల విరాళంయిచ్చారు.

శాంతి భద్రతలను భంగపరిచే వారిపై కఠిన చర్యలు

కాశ్మీర్‌లో అల్లరిమూకలకు

శ్రీ సాదిక్ హెచ్చరిక

శ్రీనగర్, మే 11

అనవసరంగా రాష్ట్రంలో అల్లర్లు రేకెత్తించి శాంతిభద్రతలకు ప్రమాదం తెచ్చేవారిపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకుంటుందని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. యం. సాదిక్ చెప్పారు.

శ్రీనగర్‌లోని మారుమూల ప్రాంతములలో కొందరుగుండాలు పాకిస్తాన్ ఏజంట్లసహాయంతో చట్టవిరుద్ధ చర్యలకు దిగి అభివృద్ధివేగాన్ని అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారని, ఈ రాష్ట్ర అభివృద్ధి కార్యకలాపాలకు అడ్డుతగిలేదుండగీళ్ళను ప్రభుత్వం అణచి వేసేందుకు కృతనిశ్చయంగా ఉందని శ్రీ సాదిక్ నిన్న ఇక్కడికి విచ్చేసిన వర్తకులతో వచ్చిన లోంబాయి విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ స్పష్టముగా ప్రకటించారు.

ప్రభుత్వం అల్లర్లను అణచి వేయడానికి ప్రయత్నం సాధ్యమైనంత తక్కువ బలప్రయోగం చేస్తూ ఉంది. ఐనా అలజడిని సృష్టి చేయ్యక్తులు చివరిసారిమళ్ళీ ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఐదారు రోజులలో రాష్ట్రంలోని పరిస్థితి మామూలుగా అవుతుంది. కాని పాకిస్తాన్ ఇంకా కొన్ని ఇతర దేశాలు ఈపరిస్థితిని త్వరగా చిత్రించ ప్రయత్నిస్తున్నాయి.

ఈ రాష్ట్ర ప్రజలు శాంతికాముకులుగా రాష్ట్రసౌభాగ్యానికి కృషిచేయడంలోనేమగ్నులై ఉన్నారని కాశ్మీర్ ముఖ్యమంత్రి వివరించారు.

జమ్మూ-కాశ్మీర్ భారతదేశంలోని అవిభాజ్య ప్రాంతాలని శ్రీ సాదిక్ నొక్కివక్కాణించారు.

కాశ్మీరుకు పర్యటకులు అధికసంఖ్యలో వస్తున్నందుకు శ్రీ సాదిక్ సంతృప్తిని వెలిబుచ్చుతూ ఈ ఋతువులో దేశప్రజలు కాశ్మీర్‌కు ఇంకాఎక్కువ సంఖ్యలో వస్తారని ఆశించారు.

పాక్-భారత దేశాలకు ఎన్‌క్రుమా విజ్ఞప్తి

వివాద శాంతియుత పరిష్కారానికి చర్చలకు

ఘానా, మే 11

తమ వివాదాల్ని శాంతియుతంగా పరిష్కరించుకోడానికి భారత-పాకిస్తాన్ దేశాలు మళ్ళీ నూతన ప్రయత్నాలు చేయడం మంచిదని ఘానాఅధ్యక్షుడు క్వామే న్‌క్రుమా నిన్నచెప్పారు.

ఇక్కడ జరుగుతున్న నాలుగో ఆఫ్రో-ఆసియా సౌభ్రాతృత్వ సమావేశానికి న్‌క్రుమా ప్రారంభోత్సవము చేశారు. ఈ సమావేశానికి ఆసియా-ఆఫ్రికా లాటిన్ అమెరికా దేశాలనుండి 70 రాజకీయ పార్టీలకు, ఇతర సంస్థలకు చెందిన 8 వందల ప్రతినిధులు హాజరయ్యారు.

వారం రోజుల పాటు జరిగే ఈసమావేశం నిన్నటినుండి ఇక్కడి క్వామే న్‌క్రుమా నిద్దాంతసంస్థ భవనములో ప్రారంభమైనది.

అధ్యక్షుడు న్‌క్రుమా తన ఉపన్యాసములో మలేషియా-ఇండోనీషియా దేశాలు కౌండు పేబుల్ చర్చలు ప్రారంభించ వలసిన అవసరముందని అన్నారు.

గ్రామీణ విద్యుదీకరణ

హైదరాబాద్ మే 11

ఖమ్మం తాలూకాలోని బల్లేపల్లి, దాని శివార్లలో పారిశ్రామిక వ్యవసాయ, గృహావసరాల నిమిత్తమూ, విద్యుదీపాల నిమిత్తమూ 407,750 లక్షల అంచనాతో విద్యుచ్ఛక్తి సౌకర్యము కలిగించే ప్రతిపాదనకు విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ ఇంజనీరు అంగీకరించారు.

17 వ వారం

జోహార్ ఫిలిమ్స్ వారి:

జోహార్, మహమూద్ నటించిన

గోవా



తా: మహమూద్, ఐ.యస్.జోహార్, సిమి, సోనియా సహని.

దర్శకత్వం: ఐ. యస్. జోహార్

సంగీతం: కల్యాణ్‌జీ ఆనంద్‌జీ

రాయల్ - హైదరాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30

—శ్రీ సిటి కార్పొరేషన్ రిలీజ్

31 వ వారం

రాజేశ్వర్

మీర్జాలగూడ

బి.ఎన్.పిక్చర్స్ వారి

రామదాసు

ఆటలు: 5-30, 9-30.

నేటి రాత్రి

ఫిల్మిండియా వారి:

సంగ్రామ్

(కలర్‌లో కొంతభాగం)

తా॥ దారాసింగ్, గితాంజలి, సంధ్యారాణి, అరుణా ఇరాని, మారుతి, ఉమాదత్, కింగ్‌కాంగ్.

దర్శకత్వం: బాబుభాయ్ మిస్త్రి

సంగీతం: లాలా అసార్ సత్తార్

ప్యాలెస్ - హైదరాబాద్ సటరాజ్ - సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

అలంకార్ టాకీస్-లాహూర్

శ్రీ సిటి కార్పొరేషన్ రిలీజ్

6వ సంయుక్త వారం

విభూతి మిత్రాస్:

జీచాహ్తా హై

తా: జాయ్‌ముఖర్జీ, రాజశ్రీ, రాజేంద్రనాథ్, అనిలచటర్జీ, మోతీలాల్, నజీర్ హుసేన్, జీవన్, శ్యామ, పూర్ణిమ.

దర్శకత్వం: విభూతిమిత్ర.

సంగీతం: కళ్యాణ్‌జీ-ఆనంద్‌జీ

బసంత్ - హైదరాబాద్ శాయిటాకీస్ - బొలారం

ఆటలు: 3-15, 6-30, 9-30

-మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్

36 వ సంయుక్త వారం

పాండవ పిల్లలకు

పాండవ వనవాసము

రాహత్ - ముషీరాబాద్ రీగల్ - హైదరాబాద్

ప్రతిరోజు 2 ఆటలు:

—వాడీ రిలీజ్.

6వ సంయుక్త వారం

విజయా వారి బ్రహ్మరథ రిలీజ్ చిత్రం

సత్యహరిశ్చంద్ర

కె.వి రెడ్డి, B.Sc (HONS)

అశోక్ - హైదరాబాద్

మినర్వా - సికింద్రాబాద్

ఆటలు: 2-15, 6-00, 9-30.

మరియు

మార్కండేయ - వరంగల్ మోహన్ - నిజామాబాద్

సుందర్ - ఖమ్మంమెట్

—విజయ రిలీజ్.

4వ సంయుక్త వారం

కిషోర్ సాహుస్:

పూనమ్-కి-రాత్

(వయోజనులకు మాత్రమే)

తా: మనోజ్‌కుమార్, కుముద్ ఛుగాని, నందిని, శివ్‌కుమార్, రవీంద్రబెనర్జి, లాజేంద్రనాథ్, ప్రవీణ్ చౌదరి, కిషోర్ సాహు.

నిర్మాణం, దర్శకత్వం: కిషోర్ సాహు

సంగీతం: సలీల్ చౌదరి

నౌరంగ్ - హైదరాబాద్ మనోహర్ - సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30.

మరియు

రీగల్ - బొలారంగాబాద్ చిత్రలేఖ - బీదర్

—విజయ రిలీజ్.

నేడే చూడండి నేడే చూడండి

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

Behind every great man there is a bottle of

GOLD SPOT

GREAT MEN FEEL EVEN GREATER WITH GOLD SPOT. IT'S SUPERB TASTE IS THE BEST. GET BEHIND ONE FIRST CHANCE YOU GET. SNAP THE CAP AND SIP STRAIGHT FROM THE ICE COLD BOTTLE. HERE IS TO YOU & THE GOOD OLD GOLD SPOT.

You'r looking great

SS-E-96

గర్ ముఖేశ్వర్ రైలు ప్రమాదం

ఇట కారణం కాదని రైల్వేల ఉపమంత్రి

న్యూఢిల్లీ, మే 11

మే నాలుగవ తేదీన గర్ ముఖేశ్వర్ వద్ద జరిగిన రైలు ప్రమాదంలో రైల్వే సామగ్రి ఉద్దేశ పూర్వకంగా తొలగించబడిందనే అనుమానించటానికి యెటువంటి ఆస్కారము లేదని రైల్వేల ఉపమంత్రి శ్రీ పామ్‌నాథ్ శాస్త్రి లోకసభలో చెప్పారు.

ఇది కుట్ర వలన జరిగిన ప్రమాదం కాదా అని శ్రీ మురహరి పశ్నించగా ఎంక్వయిరీ రిపోర్టు యింకా చేరలేదని అన్నారు.

గర్ ముఖేశ్వర్ స్టేషన్‌లోకి ప్రవేశించబోతుండగా ఇంజను, నాలుగు వాగెన్‌లు పట్టాలుతప్పాయని ఇద్దరు రైల్వేఉద్యోగులకు అరుగురు ప్యాసింజర్లకు స్వల్ప గాయాలు తగిలాయని వివరించారు.

హైదరాబాద్, మే 11

పార్లమెంటు సభ్యుడు శ్రీహరిశ్చంద్ర పాండా సభ్యత్వాన్ని అనర్హతకోర్కెపై నిజామాబాద్ జిల్లాపంపత్తు పునరుద్ధరించింది.

ముదాసుపోర్టు ట్రస్టు స్వల్ప జీతగాళ్లకు సెలవుల పథకం

మద్రాసు, మే 11

మద్రాసుపోర్టు ట్రస్టుబోర్డు స్వల్ప జీతగాళ్లకు సెలవుల పథకాన్ని ఆమోదించింది. ప్రభుత్వ రంగంలోని సంస్థలలో ఇలాంటి పథకాన్ని ఆమోదించడము యిదే ప్రథమం.

నెలకు 200 రూపాయల జీతానికి మించని ఉద్యోగులకు ఈ పథకం వర్తిస్తుంది. బొగ్గుమోసే కూలీలకుకూడా ఇది వర్తిస్తుంది.

ఈ పథకం క్రింద వివిధ శాఖలలో పని చేసే 4వ మంది ఉద్యోగులను రెండు జట్లుగా దేశంలోని పదో ఒక వంతు శాఖాధికారులకు పక్షం రోజుల పాటు పంపుతారు. వారి బాధ్యతను, పనికి ఖర్చుల్లో సగభాగాన్ని పోర్టుట్రస్టు భరిస్తుంది. దీనిని పోర్టుట్రస్టు సంక్షేమనిధి భాగాలో ఖర్చు పెడతారు.

90 రోజుల సెలవుకు అర్హతగల ఉద్యోగులు మద్రాసుపోర్టుట్రస్టు మరో రెండు పోర్టుశాఖల పథకాలను కూడా పరిశీలిస్తోంది.

ఆహార ధాన్యాల రవాణాపై జోనల్ నిర్బంధాల తీసివేసే ప్రసక్తిలేదు: శ్రీ సుబ్రహ్మణ్యం

న్యూఢిల్లీ, మే 11

ప్రస్తుత పంటల తరుణంలో ఆహార ధాన్యాల రవాణాపై జోనల్ నిర్బంధాలను తొలగించేవిషయం కేంద్ర ఆహారమంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం నేడు లోకసభలో అన్నారు.

శ్రీ యశ్పాల్ సింగ్, మరికొందరు అడిగిన ప్రశ్నకు శ్రీ సుబ్రహ్మణ్యం పై సమాధానమిచ్చారు.

పంజాబులో గోధుమధర మర్యాల్ప ముగా వున్నదనిఅందువల్ల కనీసం ఉత్తర ప్రదేశ్, పంజాబురాష్ట్రాల విషయములోనైనా జోనల్ నిర్బంధాలను తొలగించే విషయం పరిశీలిస్తారా అని శ్రీ ఎన్. జి. రంగా అడిగారు.

ఇటీవల ముఖ్యమంత్రుల సమావేశములో జోనల్ నిర్బంధాల విషయం పరిశీలించామని, వాటిని తొలగించరాదని యీ సమావేశంలో నిర్ణయం చేశారని శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిచ్చారు.

పంజాబు, ఉత్తరప్రదేశ్‌ల మధ్య రవాణా నిర్బంధాలను తొలగించే విషయమైనా కూడా ఈసమావేశములో చర్చించారు. ఉత్తరప్రదేశ్‌లో యీ ఏడాది పంటలు బాగానే వున్నాయి. ఈ రాష్ట్రం స్వయంపోషకంగా వుండగలదని అంచనా వేశారు. ధరలు తగ్గే అవకాశం కన్పిస్తున్నదని మంత్రి తెలిపారు.

ఒకవైపున ప్రభుత్వము జోనల్ నిర్బంధాలను తొలగించేందుకు సిద్ధంగా లేదు. మరో వైపున మార్కెట్‌లోకి చౌక గోధుమ నిల్వలను ప్రభుత్వము రైతుకు గిట్టుబాటయ్యే ధరలకు కొనగలదనే నమ్మకం లేదు అని శ్రీ లాహిర్ సింగ్ అన్నారు.

పున్న నిల్వలను ప్రభుత్వం రైతుకు గిట్టుబాటైన ధరకు కొనుగోలు చేయగలదని తానిదివరకే హామీయిచ్చానని యిది అమలయ్యేట్లు చేయగలనని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. అయితే మార్కెట్‌లో రైతుకు ఎక్కువధర తన సరుకును అమ్ముకొనే అవకాశం వుంటే ప్రభుత్వం తొక్కముచేసుకో బోదన్నారు.

మధ్యప్రదేశ్ ప్రభుత్వము గోధుమకు నిర్బంధ ధరల నిర్ణయించినందున మధ్యప్రదేశ్‌లో గోధుమ మార్కెటులోకి చౌరడం లేదని మంత్రి మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు.

జయంతి కంపెనీకి మరో నౌక

జపాన్ నుండి వస్తున్నటు ధర్మతేజా వెల్లడి

హైదరాబాద్, మే 11

జయంతి షిప్పింగ్ కంపెనీ నౌకలకు మరో మూడు నౌకలు చేర్చారు. జయంతి కంపెనీకి చెందిన నౌకలలో ఇది 28వది. జపాన్ నుండి ఇది ఇండియాకు సమీపానికి వస్తున్నట్లు శ్రీ జయంతి ధర్మతేజా నేడు విలేకరులతో అన్నారు.

ఈ నౌక కూడా చేరడంతో జయంతి కంపెనీ శక్తి 5.23 లక్షల టన్నులకు పెరిగింది. మరో రెండు మూడు నౌకలు కూడా యీ కంపెనీకి చేరనున్నాయి. రెండు నెలల్లో యీ పని జరుగుతుంది.

నిజామాబాదు జిల్లా పరిషత్తు సమావేశం

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

నిజామాబాదు, మే 11

ఈనెల 7 వ తేదీన నిజామాబాదు జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశము జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ కె.ఆర్. రాజారెడ్డి అధ్యక్షతన జరిగినది. సమావేశములో జిల్లా సెక్రెటరీ కమిటీ సభ్యులుగా శ్రీ కె. ఆర్. గోపిరాజారెడ్డిని ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు.

పరువుల సప్లయి విషయములో వివరంగా చర్చలు జరిపినారు.

తెలంగాణ రీజినల్ కమిటీ ఫండ్‌ను త్వరగా ఖర్చు చేయవలయునని రోడ్లు పరస్థితుల గురించి చర్చ జరిపినారు.

బావిలో పడి యువకుని దుర్మరణం

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

నిజామాబాదు, మే 11

సుభాష్‌నగర్ వీధిలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో, శివరాములు అను 25 సంవత్సరముల యువకుడు ప్రమాదవశాత్తు బావిలో పడి ఈనెల 6వ తేదీన మరణించినట్లు తెల్సినది. శివరాములు అక్కడ ఒక కంట్రాక్టర్ వద్ద కూలీగా పనిచేయుచుండెను. ఈతని శవము 7 వ తేదీన బావిలో తేలినదెను. పోలీసులకు సమాచారము అందిన వెంటనే పంచనామా జరిపి దర్యాప్తు చేస్తున్నారు.

ఎక్సైజ్ కలెక్టరేట్ కంట్రాక్టర్లకు నోటీసు రద్దు

హైదరాబాద్, మే 11

జనవరి 1వ తేదీతో 186 నెంబరుగల ఎక్సైజ్ కలెక్టరేట్ కంట్రాక్టర్లకు నోటీసు 26-4-65 నుండి రద్దుచేయబడినది. స్టేట్ లైట్ హౌస్, కోఠి, రెసిడెన్సీ రోడ్డు, హైదరాబాదు ఆంధ్రప్రదేశ్ హెచ్ బారు ఎలక్ట్రికల్ ఇన్‌స్టలేషన్ పనులను చేపట్టకుండా రద్దుచేయబడిన సమయములో నిషేధించడమైనది. ఆ విధమైన పనులను ఎవరయినా వారికే చేయించుకున్నట్టయితే అది వారి స్వంతపూచీ మీదనే చేయించుకుంటున్నట్టుగా భావించడమౌతుంది.

నగరంలో కొత్తరకపు దోపిడీ ముఠా

హైదరాబాద్, మే 11

నగరములో కొత్తరకపు దోపిడీ ముఠా ఒకటి బయలుదేరింది.

వీరు వివిధ రకాల నాణాలను వెదజల్లుతారు. దారిన పోయేవారి దృష్టిని అటువైపు మళ్ళిస్తారు. వాటిని ఎదరయినా పరుకొంటుంటే రహస్యముగా పొంచివుండి కనిపెట్టి అవ్యక్తి నుంచి డబ్బుకాజేస్తారు.

మదీనా బిల్డింగుపద్ద ఇటీవల వారు యీ విధంగా యిద్దరు వ్యక్తుల నుంచి 3 వేలు కాజేశారు.

నేడు సికింద్రాబాద్‌లో యీ వలవన్ని 11 వేల రూపాయలు కాజేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

లేబొరేటరీ భవనానికి శంకుస్థాపన

నెల్లూరు, మే 11

స్టోన్‌హౌస్ పేటలోని మునిసిపల్ హైస్కూలులో ఒక లేబొరేటరీకి నిన్న ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి శంకుస్థాపన చేశారు.

ఈ భవనానికి లక్షరూపాయలుఖర్చు కాగలదని అంచనా వేశారు.

నూనె, సహజ వాయువుల కమిషన్ అంక్షేపాలు

సక్రమంగా లేవని రెండవసారి ఆడిట్ రిపోర్టు విమర్శ

న్యూఢిల్లీ, మే 11

నూనె, సహజ వాయువుల కమిషన్ ఎకౌంట్సు విధానం లోపభూయిష్ఠంగా ఉందని విమర్శించినప్పటికీ దానిని సరిదిద్దు కోలేదని ఆ కమిషన్ సాంవత్సరిక అకౌంట్లపై ఆడిటురిపోర్టులో పేర్కొనబడింది.

ఈ కమిషన్ అంతర్గతంగా కంట్రోలు, పరిశీలన సరిపోయినంతగా లేదని సరిగాలేని స్టేటుమెంట్ల ఆధారముగా బాలన్స్‌షీటులో అంకెలు చేయబడినాయని స్థిరాస్తులు, తాత్కాలికఆస్తులు అప్పులు, లాభాలు మొదలయిన వాటి గురించిన అంకెలను సరిచూడలేకపోయినదని ఆ రిపోర్టులో ఉంది.

ఆశాఖకు సంబంధించిన మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ లోకసభలో ఈ రిపోర్టును ప్రవేశపెట్టారు.

చైనా ప్రముఖులకు చేసే విందులు

భారత రాయబారులు హాజరు కారాదని రాజ్యసభలో సూచన

న్యూఢిల్లీ, మే 11

చైనా ప్రముఖులు గౌరవార్థం చేసే సన్మానాలకు భారత రాయబారులు హాజరుకావడంపట్ల నేడు రాజ్యసభలో ప్రతిపక్షసభ్యులు పమర్శించారు. భారత వ్యతిరేక ప్రచారం చేస్తున్న చైనా ప్రముఖుల సన్మానాలకు హాజరుకాకూడదని వారన్నారు.

ఆయా దేశాలు చైనా ప్రముఖులకు జరిపే సన్మానాలనూ, పంపే ఆహ్వానాలను అంగీకరించవలసిందిగా భారత ప్రభుత్వం తన రాయబార్లకు సలహా యిచ్చింది. అయితే చైనావారు ఏర్పాటుచేసే ఇలాంటి కార్యక్రమాలకు వీరు హాజరుకావడం మానేశారని విదేశాంగ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ మతి లక్ష్మీ మీనన్ సమాధానమిచ్చారు.

శ్రీ స్వరణ్‌సింగ్ తోడ్పాటు చేసికొని అతిథ్యమిచ్చి దేశానికి, చైనావారు ఏర్పాటుచేసే కార్యక్రమాలకు వున్న వ్యత్యాసాన్ని సభ్యులు గుర్తించాలని అన్నారు.

పాకిస్తాన్ పరగణాలలోకి భారత అధికార్ల జట్టు ప్రవేశం

కూచ్‌బిహార్, మే 11

కూచ్‌బిహార్ పోలీస్ సూపరింటెండెంటు పాకిస్తాన్‌లోని కజాల్‌దిఘి తదితర పరగణాలలోకి కొందరుభారత అధికార్లతో విన్న మధ్యాహ్నం 2-30 గంటలకు ప్రవేశించారు.

పశ్చిమ బెంగాలు, తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులమధ్య జరిగిన ఒప్పందం ప్రకారము ఒకరి ప్రాంతంలోకి మరొకరు ప్రవేశించేందుకు వీలేర్పడింది.

ఇద్దరు బ్లాక్‌మార్కెట్ వర్తకుల అరెస్టు

హైదరాబాద్, మే 11

గోలకొండలోని ఇద్దరు కిరాణా వర్తకులు సుదన్‌లాల్, బాబులాల్ అగర్వాల్ కిలో 35 పైసలకుఅమ్మవలసిన ముతకబియ్యాన్ని 70 పైసలకు అమ్మినందుకు ప్రత్యేక గూఢచారిదళం వారు అరెస్టుచేశారు.

అబ్దుల్లాపై ఆంక్ష అక్రమమటః

రాజ్యసభలో ఒకసభ్యుని తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, మే 11

రాజ్యసభలో కామన్‌వెల్త్ సభ్యులు శ్రీ జి. రామచంద్రన్ షేక్ అబ్దుల్లాపై ఆంక్షను విమర్శిస్తూ తన వైఖరి గురించి జవాబు చెప్పుకోటానికి అబ్దుల్లాకు అవకాశం ఇచ్చి ఉండాల్సిందని అన్నారు. మనకు సంతృప్తికరంగా లేకపోతే అప్పుడు ఆతన్ని నిర్బంధించినా బావుండేది అని అన్నారు.



గురువారం మే 13

హైదరాబాద్-ఎ 405.4 మీ ఉ. 5-30 సుప్రభాతము, 5 40 అంబా 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి: 7-00 తెలుగు వారి సంకీర్తనం (భక్తిపాటలు) 7-45 సంగీత శిక్షణ 8-00 అంబా.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 చిత్రసీమ 1-40 హిందీ, 1-50 తెలుగు, 2-10 ఉర్దూ.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 హైదరాబాద్ బి వలె, 7-00 తెలుగు, 7-15 హైదరాబాద్ బి వలె, 7-45 రాగం, తానం, పల్లవి 8-45 శేర్ కబాధర్ చౌధరి 9-00 అంబా, 9-15 ఉర్దూ, 9-30 అఖిలభారతరూపక కార్యక్రమము 10-00 ఖాయ్‌లాల్ బరోత్, వేణువు 10-30 అంబా.

హైదరాబాదు- బి. 89 42 మీ (హైదరాబాద్ మాతమే)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

ప్రసారం 1 (తరువాయి)

60.12 మీ 6-00 హైదరాబాద్ ఎ వలె.

42 02 మీ (హైదరాబాద్ మాతమే) మ: 12.30 హైదరాబాద్ ఎ వలె, 1-00 మీనాక్షి సుఖనవడం.

60.12 మీ

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 చిత్రసీమ.

విజయవాడ 357.1 మీ

ఉ: 6-30 సుప్రభాతము, 6-40 అంబా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తెలుగు, 7-15 చతురంగము, కదంబ కార్యక్రమం, 7-30 సుందరవల్లి సూర్యనారాయణమూర్తి, క్లారినెట్ 8-00 అంబా, 8-15 ప్రాంజలి 8-30 మిట్టదొడ్డి సత్యవతి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 సుందరవల్లి సూర్యనారాయణమూర్తి, క్లారినెట్ 1-30 లలిత సంగీతం, 1-40 హిందీ, 1-50 తెలుగు.

సా: 6-00 స్థానిక సర్వకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సర్వస్తుతాంశము, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 పిల్లల సంగీతం 7-45 రాగం, తానం, పల్లవి (ప్రదామునుండి తెలి) 8-45 లలిత సంగీతం, 9-00 అంబా, 9-25 వి రామ సంగీతం, 9-30 అఖిలభారత యువకం 10-00 సంగీత రూపకములనుండి 10-30 అంబా.

ఈ సంవత్సరాంతంలో ప్రధాని ఐదేశపర్యటన

న్యూఢిల్లీ, మే 11

రష్యా పర్యటనఅనంతరం ఈ సంవత్సరము చివరిభాగంలో తాము మరికొన్ని దేశాలు సందర్శించవచ్చునని ప్రధాని శాస్త్రి నేడు లోకసభలో ఒక సభ్యునిప్రశ్నకు యిచ్చిన లిఖిత సమాధానంలో తెలియజేశారు.

షేక్‌బుల్లా భారత దేశానికి వంతిరేకముగా ప్రచారం సాగించాలనేదే అతని లక్ష్యమైఉన్నట్లయితే భారత దేశం రాకుండా విదేశాలలోనే ఉండిపోయేవాడని చెప్పారు.

భారత-పాకిస్తాన్ కాశ్మీర్ లకు సంతృప్తికరంగా ఉండే విధంగా ఈ సమస్య పరిష్కారం కావాలని అబ్దుల్లా తనతో చెప్పాడని, అలా అరిగితే అది ఒక అద్భుతమయిన విషయం అవుతుందని చెప్పానని ఆయన వివరించారు.

అబ్దుల్లా అరెస్టు కాశ్మీర్‌లో చెడు పరిణామాన్ని కలిగిస్తుందని దానివలన కాశ్మీరులో పరిస్థితులు బాగుపడతాయని ఎవరయినా అనుకుంటే వారు కేవలం భ్రమలో ఉన్నారని అనాల్సి వస్తుందని అన్నారు.

'సమయోచితం' కాశ్మీర్ యూత్ ఫ్రంటు తీర్మానం

కలకత్తా, మే 11

షేక్‌బుల్లాపై అంతవిధించి సరైన సమయంలో చర్యతీసుకున్నందుకు, ఆ విధంగా దేశవ్యతిరేక చర్యలను అదుపులో పెట్టినందుకు ఇండియన్ నేషనల్ కాశ్మీర్ యూత్ ఫ్రంటు ప్రభుత్వాన్ని అభినందించింది.

జనరల్ కౌన్సిలలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

పాకిస్తాన్‌ను ఎదిరించటానికి ముస్లిములు ఎంతటి త్యాగాలకైనా సంసిద్ధులవాలని ఉద్బోధించారు.

ప్రపంచ ముస్లిం సభ

(మొదటిపేజీ తరువాయి)

సంఖ్యాక ముస్లిముల గురించిగాని ఈ సమావేశము యెటువంటి తీర్మానమూ చేయలేదని ఈ తీర్మానాన్ని సబ్‌కమిటీ స్థాయిలోనే ఆమోదించబడ్డాయని, అది సమావేశములో చర్చకుకూడా రాలేదని అన్నారు.

కాశ్మీర్‌లో ప్రజల అభిప్రాయాన్ని ప్లెబిసైట్ ద్వారా తెల్సుకోవాలనే తీర్మానాన్ని షేక్‌బుల్లాయే ప్రాయగా దానిని సబ్‌కమిటీలో సిరియా దేశ ప్రతినిధి ప్రతిపాదించాడని భారత ప్రతినిధి శ్రీ నూరుద్దీన్ తీవ్రంగా వంతిరేకించగా, షేక్‌బుల్లా గట్టిగా బలపర్చాడని, మొత్తం సబ్‌కమిటీలో యావన్మందీ ఈ తీర్మానాన్ని బలపర్చారని చెప్పాడు.

పాకిస్తాన్ ఈ ప్రపంచ సమావేశం ప్రారంభం కావటానికి రెండువారాల ముందునుంచీ అక్కడ చేరుకొని పెద్ద ప్రచారం చేశారని వెల్లడించారు.

షేక్‌బుల్లా ఈ తీర్మానంపై మాట్లాడుతూ ఈ సమస్యపై కొన్ని ముస్లిం దేశాల ప్రతినిధుల ప్రతినిధివర్గాన్ని భారత-పాకిస్తాన్ దేశాలకు పంపాలని, కాశ్మీరులో పరిస్థితి అధ్యయనంకనీ, భారత-పాకిస్తాన్ దేశాలు శాంతియుతముగా పరిష్కారం చేసుకోవటానికి సూచనలు చేయాలని సూచించాడని చెప్పారు

ముస్లిం అల్పసంఖ్యాకులపై ప్రవేశపెట్టబడిన తీర్మానంలో భారతదేశములో ముస్లిములు నరకంలో నివసిస్తున్నారనే ధోరణిలో తీర్మానం ప్రతిపాదించబడగా, దానిని భారత ప్రతినిధివర్గం తీవ్రంగా వ్యతిరేకించిందని, షేక్‌బుల్లాకూడా భారత ప్రతినిధివర్గాన్ని బలపర్చాడని, అతని పట్టుదలవల్లనే ఆతీర్మానం ఉపసంహరించబడి, భారత ప్రతినిధివర్గానికి ఆమోదయోగ్యంగా వుండే తీర్మానం ప్రవేశపెట్టబడి ఆమోదింపబడిందని తెలిపారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల

నిపుణులైన సాంకేతికబృందం, ప్రముఖతారాగణంతో నిర్మించిన మహత్తర గాథాచిత్రం



నిర్మాతలు ఎస్.ఎస్.భట్ ఎం.రామిరెడ్డి
దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు

శారద, ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, నాగయ్య, భానుమతి, జమున, గీతాంజలి, రమణారెడ్డి, నాగభూషణం, రామకృష్ణ, జేవీఎస్‌కేం.

సంగీతం: కె. వి. మహాదేవన్ | పాటలు: అత్రేయ | సంభాషణలు: సముద్రాల (జూనియర్)

ప్రభాత్ - హైదరాబాద్ | అంబలి - సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 10-30, 2-15, 6-00, 9-30.
ముందుగా మీ సీటు బుక్ చేసుకోండి.

రాజరాజేశ్వరి- పరంగత్ | అశోక్- నిజామాబాద్ | నాగేశ్వర- కొత్తగూడెం

14వ సంయుక్త వారం!



దీపక్ - హైదరాబాద్ | అజంతా - సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30 | ఆటలు: 6-00, 9-30
14-5-65 నుండి వెండితెర - బాలాజీ

14-5-65 శుక్రవారం మధ్యాహ్నం 12-30 కు గొప్ప విడుదల

శ్రావ్యమైన సంగీతం, అత్యద్భుత నృత్యం, ప్రకటనీయమైన సంగీత జాడీలతో నిండిన ఉత్తమ గాథాచిత్రం

యంగ్ ఇండియా ఎంటర్‌టెయినర్స్

"హమ్ దివానే"

తా. ముంతాజ్, చంద్రశేఖర్, భగ్‌వాన్, అప్పుకాన్, అన్వర్, హెలెన్, జగ్, మాలతి, సత్యమాల.

దర్శకత్వం: భగ్‌వాన్ | సంగీతం: అన్నాసాహెబ్ | నిర్మాణం: బాబూభాయ్‌షా

లిబర్టీ - హైదరాబాద్ | ప్రకాష్ - హైదరాబాద్ | అజంతా - సికింద్రాబాద్

మే 14, 15, 16 తేదీలు ప్రతిరోజు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

—ప్రమోద్ పిక్చర్స్ రిలీజ్.

నేడే చూడండి!

హైదరాబాద్ మూవీస్

కోలుబొమ్మలు

దర్శకత్వం: పి. యస్. రావు | సంగీతం: పి. లక్ష్మీకాంతరావు



సాగ...

ప్రతిరోజు ... ఆటలు ...

Edited Printed and published by N. Narotham Reddy M A for the Golkonda Publications Ltd at Golkonda Printing Press Hyderabad (A P)